

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జోగుళాంబ
గద్వాల



మంగళవారం, 22 ఆగస్టు 2017, పేజీలు:20

ఆధార్ అను సంధానం ఇలా..

రైతులు తన ఆధార్, పట్టాదారు పాసు పుస్తకాన్ని ఎరువుల దుకాణానికి లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి తీసుకెళ్లాలి. అక్కడ ఉన్న పాస్ మిషన్‌లో భూముల వివరాలను అనుసంధానం చేస్తారు. అనంతరం రైతు వేలి ముద్ర తీసుకుంటారు. ఇలా ఆన్‌లైన్‌లో నమోదైన వివరాల ప్రకారం ప్రభుత్వం కంపెనీలకు రాయితీ ఇస్తుంది.

పీవోఎస్‌ల ఏర్పాటుకు 31 గడువు

రైతులు కొనుగోలు చేసే ఎరువులకు ఆధార్‌ను తప్పని సరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విధానం జూన్ 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చినా పీవోఎస్‌లు అందుబాటులోకి రాకపోవడంతో జాప్యం జరిగింది. దీంతో ఈ నెల 31లోగా ప్రతి దుకాణ దారుడి వద్ద పీవోఎస్ (పాయింట్ ఆఫ్ సెల్) మిషన్ తప్పక ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మిషన్‌లను దుకాణాదారులకు అందజేసే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం కొన్ని కంపెనీలకు అప్పగించింది. అయితే గడువులోగా ఆయా కంపెనీలు మిషన్‌లను దుకాణాదారులకు అందజేయలేకపోయాయి. దీంతో ప్రభుత్వం తిరిగి ఈ నెల 31లోగా మిషన్‌లను అందుబాటులోకి తీసుకు రావాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు అధికారులు పీవోఎస్‌ల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారు.

3లో

జిల్లాలో మొత్తం సాగు విస్తీర్ణం	4,96,956 ఎకరాలు
ఎరువుల దుకాణాల డీలర్లు	137 మంది
వ్యవసాయ పరపతి సంఘాలు	12



- ఎరువులకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి
- మిషన్లు అందక ఇప్పటికే జాప్యం
- కేంద్రం ఆదేశాలతో మళ్లీ కదలిక
- జిల్లాకు చేరిన 137 మిషన్లు
- ఈ నెలాఖరుకు ప్రక్రియ పూర్తికి చర్యలు
- ఏటా ప్రభుత్వానికి రూ.వేల కోట్లు ఆదా

అక్రమాలకు కళ్లెం

కంపెనీలు అక్రమగా రాయితీ పొందడానికి వీలుండదు. ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలింపునకు కూడా చెక్ పడినట్టే.



AADHAAR

మరో నలుగురు..

- క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చేసిన పోలీసులు
- నాలుగు సెల్‌ఫోన్ల స్వాధీనం



పోలీసుల అదుపులో క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులు

7

ప్రభుత్వ పథకాల ప్రచారంలో యువత

- మినీ ఏటీఎం ప్రారంభం
- నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్న యువకులు
- వేలిముద్ర ద్వారా నగదు విత్ డ్రా
- కళాశాల విద్యార్థులకూ ఉచితంగా సేవలు

2



నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుడుంబా రహిత జిల్లాగా మారుస్తాం

కలెక్టర్ రజత్ కుమార్ షైనీ

సారా వృత్తిని మానేసిన వారికి మేకలు పంపిణీ



గొర్రెల రశీదులు ఇస్తున్న కలెక్టర్

20

మా మొర ఆలకించండి సారూ..

వికలాంగులైన ఇద్దరు పిల్లలతో వచ్చి కలెక్టర్‌కు తమ బాధను వివరిస్తున్న దంపతులు



- గోడు వెల్లబోసుకున్న మాచర్ల వాసులు
- నెలల తరబడి తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన
- పెరుగుతున్న భూ సమస్యల వినతులు
- బతుకుదెరువు చూపండని కలెక్టర్‌కు మొరపెట్టుకున్న దంపతులు
- ప్రజావాణికి బారులుదీరిన బాధితులు

20

ఉద్యోగ భద్రత కల్పించండి

తపాలా ఉద్యోగుల ర్యాలీ



కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్తున్న తపాలా ఉద్యోగులు

20

ప్రభుత్వ పథకాల ప్రచారంలో యువత

- నగదు రహిత లావాదేవీలపై అవగాహన
- గద్వాలలో మినీ ఏటీఎం ప్రారంభం
- రూ. 20 వేల లావాదేవీలకు ఉచితం
- వేలిముద్ర ద్వారా నగదు విత్ డ్రా
- కళాశాల విద్యార్థులకు కంప్యూటర్‌పై ఉచిత అవగాహన



నగదుకోసం ఏటీఎం ఇస్తున్న వినియోగదారుడు



నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్న రాజు

గద్వాలక్రైం: ప్రభుత్వం నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. అయితే ఇవి సామాన్య ప్రజలకు అర్థం కాకపోవడంతో అవి అంతగా పరిగణలోకి రావడంలేదు. అందుకే యువకులు దీనిని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించేందుకు నడుం బిగించారు. అందులోనే ఒకరు జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన రాజు. అతడు బిటెక్ పూర్తి చేశాడు. ప్రభుత్వ ఉద్యోగం లభించలేదు. అయినా నిరాశ చెందక తన కంటూ ఒక ఉపాధిని ఏర్పాటు చేసుకొని కొంతమందికి ఉపాధి కల్పించాలని అనుకున్నాడు. గద్వాల పట్టణంలోని ఎమ్ఎఎల్‌డీ ప్రభుత్వ కళాశాల సమీపంలో రాజు ఆన్ లైన్ సర్వీసెసను ప్రారంభించాడు. దీంతో పాటు కళాశాల విద్యార్థులకు కంప్యూటర్‌పై ఉచిత అవగాహనను కల్పిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

● నగదు రహిత లావాదేవీలపై అవగాహన

గద్వాల పట్టణంలోని ప్రభుత్వ కళాశాలకు వెళ్లే మార్గంలో రాజు ఆన్ లైన్ సర్వీస్‌ను ప్రారంభించాడు. ప్రతిరోజు సామాన్య ప్రజలతో పాటు యువకులకు, విద్యార్థులకు ఆన్ లైన్ సేవ లు, నెట్‌పై అవగాహన కల్పిస్తున్నాడు.

● మినీ ఏటీఎం ప్రారంభం

రాజు ఆన్ లైన్ సర్వీస్ ఆధ్వర్యంలో మినీ ఎటీఎం ఏర్పాటు చేశాడు. ఐడీఎఫ్‌సీ బ్యాంక్ సహాయంతో మినీ ఏటిఎం స్వైపింగ్ మిషన్ ఏర్పాటు చేశాడు. దీంతో ప్రతిరోజు రూ. 20 వేల వరకు ఉచితంగా లావాదేవీలకు ఉచితంగా నిర్వహించుకునే అవకాశం కల్పించాడు. దీంతో ప్రజలకు లావాదేవీలు నిర్వహించడంలో ఎంతో సౌలభ్యంగా మారిందని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

● విద్యార్థులకు ఉచిత అవగాహన

ప్రతిరోజు కళాశాల విద్యార్థులకు, ప్రజలకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన లావాదేవీలపై ఉచితంగా అవగాహన కల్పిస్తున్నాడు. విద్యార్థులకు కంప్యూటర్‌పై ఉచితంగా అవగాహన కల్పిస్తు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

అవగాహన కల్పించడమే నా లక్ష్యం



ప్రతిరోజు ఒక గంట సమయం వెచ్చించి ప్రజలకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్నా. నగదు రహితంపై కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ వారిలో అవగాహన నైపుణ్యాన్ని పెంచుతున్నా. దీంతో పాటుగా కంప్యూటర్‌పై అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య వంతులను చేస్తున్నా. ప్రభుత్వ పథకాలపై అందరికి అవగాహన కల్పించడమే నాలక్ష్యం.

- రాజు, నిర్వాహకుడు

ఇబ్బంది లేకుండా డ్రా చేస్తున్నాం



బ్యాంక్‌లో డబ్బులు డ్రా చేయలంటే గంటల తరబడి క్యూలో వేచి ఉండాలి. కాని ఇక్కడ కేవలం 5 నిమిషాల్లో ఏ డబ్బులు డ్రా చేసుకొని వెలుతున్నాం. దీంతో శ్రమ, సమయం ఆదా అవుతోంది. ఇది ఎంతో సులభంగా ఉంది. దీని ద్వారా సులభంగా నగదు రహిత లావాదేవీలపై అవగాహన కలుగుతోంది.

- అక్కల శాంతారాం, వినియోగదారుడు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

అంగన్ వాడీ టీచర్లు నిర్లక్ష్యం వహిస్తే కేసులు తప్పవు

● స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి అరుణ



గద్వాలక్రైం: అంగన్ వాడీ టీచర్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్త్రీ,శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారి అరుణ అన్నారు. సోమవారం ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

అంగన్‌వాడీ సెంటర్లు ప్రభుత్వ పాఠశాలలో ఇప్పటి వరకు ఎన్ని విలీనం చేశారు?

ప్రస్తుతానికి నేనే కొత్తగా వచ్చాను. పూర్తి సంఖ్య ఇప్పటికే చెప్పలేము. ప్రభుత్వ పాఠశాలలకు దగ్గరగా ఉన్న అంగన్ వాడీ సెంటర్ల జాబితాను కలెక్టర్ ముందుంచాం. ఆయన ఆదేశాల మేరకు త్వరలోనే పూర్తి జాబితాను తెలుపుతాము.

గతంలో అంగన్‌వాడీ కేంద్రాల నుంచి 120 బస్తాల పౌష్టికాహారం పక్కదారి పట్టిన విషయంపై ఎలాంటి చర్యలు చేపట్టారు?

ఆ విషయం పూర్తిగా ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. అయితే ఎవరిపై చర్యలు చేపట్టలేదు. గతంలో ఉన్న కాంట్రాక్టర్‌ను మార్చి కొత్త వారిని నియమించాం.

గుడ్లకు రెట్టింపు బిల్లులు వేశారని ఆరోపణలున్నాయి?

ఆ విషయం మా దృష్టికి రాలేదు. రికార్డులను పరిశీలించి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.

అంగన్ వాడీ సెంటర్లపై మీ పర్యవేక్షణ ఉందా?

తాను వచ్చినప్పటి నుంచి వారంలో ఐదు రోజులు అంగన్ వాడీ సెంటర్లను తనిఖీ చేస్తున్నాను. అంతేకాక సీడీపీఓ, సూపర్‌వైజర్లకు సూచనలు ఇచ్చి అంగన్ వాడీ కేంద్రాలలోని విద్యార్థుల సంఖ్యతో ఆధార్ అనుసంధానం చేయాలని సూచించాను. సెంటర్లలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు, రికార్డులో ఉన్నవారి సంఖ్యను బట్టి పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నా.

అంగన్ వాడీ టీచర్లకు మీరిచ్చే సూచనా?

ప్రతి టీచర్ విధులు సక్రమంగా నిర్వహించకుంటే వారిపై చర్యలు కఠిన చర్యలు తీసుకుంటాం. తాను వచ్చినప్పటి నుంచి ముగ్గురికి మెమోలు జారీ చేశాం. ప్రతి టీచర్ ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు తప్పనిసరిగా కేంద్రాలలో ఉండాలి, పౌష్టికాహారం పంపిణీ విషయంలో అవకతవకలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటాము.

పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను వెంటనే చెల్లించాలి

● రంగారావు, ఎల్ఐసీ, ఐసీయూ బ్రాంచ్ సెక్రటరీ

లీడర్ వాయిస్



గద్వాలక్రైం: ఎల్ఐసీ కార్మికులకు 2012-13కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. ప్రభుత్వం ఎల్ఐసీ కార్మికుల సమస్యను పట్టించుకోకుండా నిర్లక్ష్యధోరణి వహిస్తుంది. 5,6 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలి. ఉద్యోగులకు వేజ్‌రివిజన్ (జీతాలు) 40 శాతంకు పెంచాలి. క్లాస్-3 ఉద్యోగులకు కారులోన్ ఇవ్వాలి. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కార్యాలయం అద్దెభవనంలో కొనసాగుతోంది. సొంత భవనానికి ప్రభుత్వం స్థలం ఇవ్వాలి. కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి.

అభయాంజేయుడి దర్శనం అరిష్టాల హరణం

ఆధ్యాత్మికం



పూజలు చేస్తున్న అర్చకులు

గద్వాలక్రైం: నది స్నానం కోసం వెళ్లే భక్తులకు ఎలాంటి అరిష్టాలు, దోషాలు తగల కూడదన్న ఉద్దేశ్యంతో నిర్మించినదే నది అగ్రహారం దారిలోని ఆంజనేయస్వామి దేవాలయం. సంస్థానాధీశుల కాలంలో నిర్మించిన ఈ గుడికి వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఆంజనేయుడుతో పాటు ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల విగ్రహాలు, నాగదేవతల ప్రతిమలు ఉండటంతో మహిళా భక్తుల ఎక్కువగా ఇక్కడికి వస్తుంటారు. పండగలు, పర్వదినాలు, శని త్రయోదశి, అమా వాస్య తదితర రోజుల్లో ప్రత్యేకంగా అభిషేకం, పంచామృతాభిషేకం అర్చకులు నిర్వహిస్తారు. ఆలయ ప్రతి అమావాస్య కు ఇక్కడ అన్నదానం నిర్వహిస్తారని ఆలయ పూజారి విజయేంద్రచారి తెలిపారు.

వృత్తి, నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి

● జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్‌షైనీ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రజత్‌కుమార్

(ఆంధ్రజ్యోతి, గద్వాల): ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన వృత్తి, నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవవనరుల అభివృద్ధి సంస్థ ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ షైనీ ఉద్యోగులకు వివరించారు. సోమవారం ఉదయం ఎంఏఎల్‌డీ డిగ్రీకళాశాలలో ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ఈ-లర్నింగ్ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులలో ఎంతో సామర్థ్యం ఉన్నప్పటికి వారికి సరైన శిక్షణలేక పూర్తిస్థాయిలో పనిచేయలేకపోతున్నారని అన్నారు. ప్రత్యేక శిక్షణ తీసుకోవడంతో ఉద్యోగిలో సహనంతో పాటు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. జిల్లాలో ఉన్నత స్థాయి ఉద్యోగుల సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఈ లర్నింగ్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇందులో భాగంగా మొత్తం 15 షెడ్యూల్స్ ఉంటాయని, ఒకరోజు శిక్షలో రెండు మోడ్యూల్స్ థియరీ పార్టు ఉంటుందని, మిగతా 13మోడ్యూల్స్‌ను ఉద్యోగులు తమ కార్యాలయం లేదా ఇంటి దగ్గర కంప్యూటర్ ద్వారా 60రోజులలో పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఇది పూర్తి చేసిన వారికి డాక్టర్, ఎంసీహెచ్ఆర్‌డీ నుంచి నైపుణ్యతా పత్రం అందజేయబడుతుందన్నారు. ఈనెల 21నుంచి 23వరకు జరిగే శిక్షణకు ఉద్యోగికి తనకు కేటాయించిన తేదీలలో తప్పకుండా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాసులు, ఎంఏఎల్‌డీ కళాశాల ప్రిన్సిపాల్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే కేసులు

● జిల్లా లేబర్ అధికారి మహేష్‌కుమార్

గద్వాలక్రైం: పిల్లలను బడికి పంపకుండా పనిలో పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా లేబర్ అధికారి మహేష్ కుమార్ హెచ్చరించారు. సోమవారం ధరూర్ మండలంలో ఆపరేషన్ స్మైల్ టీం ఆధ్వర్యంలో లేబర్ అధికారి తనిఖీలు చేశారు. పొలాల్లో పనిచేస్తున్న శివరాంకృష్ణ, జయన్న అనే బాలకార్మికులను గుర్తించి వారిని మహబూబ్‌నగర్‌లోని సీడబ్ల్యూసీ కార్యాలయానికి తరలించినట్లు వారు తెలిపా రు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు చిన్నారులను బడికి పంపేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. వారిని బడికి పంపకుండా చేనులలో పని చేయించిన, దుకాణాలలో గుమాస్తాగా పెట్టుకునే యజమానులపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ స్మైల్ సిబ్బంది హన్మంత్ , లేబర్ సిబ్బంది నిహారిక తదితరులు ఉన్నారు.



బాలకార్మికులను గుర్తించిన అధికారులు

పీవీఎస్‌ల ఏర్పాటుకు 31 గడువు

● మిషన్లు అందక ఇప్పటికే జాప్యం ● కేంద్రం ఆదేశాలతో మళ్లీ కదలిక
● జిల్లాకు చేరిన 137 మిషన్లు ● ఏటా ప్రభుత్వానికి రూ.వేల కోట్లు ఆదా



ఈ పాస్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న రైతులు

గద్వాల: ఎరువుల దుకాణాల్లో పీవోఎస్ మిషన్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తెరచాటుగా రైతుల పేరుతో కంపెనీలు ప్రభుత్వం అందజేస్తున్న రాయితీలు పొందకుండా, బ్లాక్‌మార్కెట్‌కు ఎరువులు తరలకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవసాయ శాఖ భావిస్తోంది. ఏటా కేంద్ర ప్రభుత్వం ఎరువుల కంపెనీలకు భారీగా రాయితీలు ఇస్తోంది. ఇదే అదునుగా ఎరువుల కంపెనీలు పెద్ద ఎత్తున ఎరువుల ఉత్పత్తితోపాటు ఆ మేరకు పంపిణీని చూపుతూ రాయితీ పొందుతున్నాయి. కంపెనీలు పొందుతున్న రాయితీ మతలబును తెలుసుకున్న ప్రభుత్వం ఫర్టిలైజర్ మానిటరింగ్ విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఎరువులకు ఆధార్‌ను అనుసంధానం చేస్తూ మొత్తం ప్రక్రియను ఆన్‌లైన్ చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే సత్ఫలితాలు అందుకున్న కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని ఈ ఖరీఫ్ సీజన్ నుంచే అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే రాష్ట్రంలో గత జూన్ నాటికి ఈ విధానం అమలులోకి రావల్సి ఉండగా పీవోఎస్ మిషన్‌లు అందుబాటులో లేకపోవడంతో ఈ నెల 31 నాటికి వాటిని తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

జోగుళాంబ గద్వాల జిల్లాలో గద్వాల, అలంపూర్ నియోజక వర్గాల పరిధిలో 1,45,365 మంది రైతులు ఉన్నారు. మొత్తం సాగు విస్తీర్ణం 4,96,956 ఎకరాలు ఉండగా, అందులో వర్షాధారం కింద 3,62,058 ఎకరాలు, ప్రాజెక్టులు, చెరువుల కింద 1,34,898 ఎకరాలు సాగు అవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా రైతులకు ఎరువులు విక్రయించడానికిగాను 137 మంది డీలర్లు, 12 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. ఈ ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం జిల్లా రైతాంగానికి యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు, అన్ని కలిపి 63,132 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయని సాగు ప్రణాళికల్లో అధికారులు ప్రతిపాదించారు ఖరీఫ్‌లో ఎక్కువగా వరి, పత్తి, వేరుశనగ, ఆముదం, శనగ, కంది, మిరప, జొన్న, మొక్కజొన్న, పెసర తదితర పంటలు సాగు చేస్తారు. వీటన్నింటికీ వేలాది మెట్రిక్ టన్నుల ఎరువులను వినియోగిస్తారు. బహిరంగ మార్కెట్లో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల విక్రయ కేంద్రాల నుంచి రైతులు తమకు కావల్సిన ఎరువులను కొనుగోలు చేస్తారు. గత ఏడాది వరకు నేరుగా దుకాణాలలో నగదు చెల్లించి ఎరువులను కొనుగోలు చేసిన రైతాంగానికి ఈ ఏడాది ఎరువులు కొనుగోలు కోసం ఆధార్ తప్పనిసరి చేశారు. బయోమెట్రిక్ విధానంతో ఎరువులను కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

ఆధార్ అనుసంధానం ఇలా..

సెప్టెంబర్ 1 నుంచి ఫర్టిలైజర్ మానిటరింగ్ సిస్టం ద్వారా అన్ని ఎరువుల దుకాణాల్లో క్రయవిక్రయాలు జరుగుతాయి. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన ప్రతి రైతు తన ఆధార్, పట్టాదారు పాసు పుస్తకాన్ని ఎరువుల దుకాణానికి లేదా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి తీసుకు వెళ్లాలి. అక్కడ ఉన్న పాస్ (పాయింట్ ఆఫ్ సెల్) మిషన్ ద్వారా ఆధార్‌ను, పట్టాదారు పాసు పుస్తకంలోని సర్వే నంబర్ ఆధారంగా భూముల వివరాలను అనుసంధానం చేస్తారు. అనతంరం రైతు వేలి ముద్ర తీసుకుంటారు. రైతు పేరు మీద ఉన్న భూముల వి వరాలు, ఎంత మేరకు సాగు చేస్తున్నారు.. ఏ మేరకు ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. అనే విషయాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈ సమాచారం కేంద్రం ప్రభుత్వం ఢిల్లీలో ఏర్పాటు చేసిన సర్వర్‌కు చేరుతుంది. ఆ సమాచారం ఇంటర్ నెట్ సహాయం ద్వారా అందరికీ అందుబాటులోకి వస్తుంది. రైతుల వివరాలతోపాటు ఎరువుల డీలర్లు దిగుమతి చేసుకున్న నిల్వలు కూడా తెలుస్తాయి. రిటైలర్లు అమ్మిన వివరాలు కూడా ఏ రోజుకారోజు తెలుస్తాయి. ఇలా ఆన్‌లైన్‌లో నమోదైన వివరాల ప్రకారం ప్రభుత్వం ఎరువుల రాయితీని కంపెనీలకు అందజేస్తుంది. దీని ద్వారా ఆయా రైతులకు ఏ మేరకు ఎరువులు కావల్సి వస్తుందనే విషయం అధికారులకు తెలుస్తుంది. ఇలా ప్రతి కొనుగోలును ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఈ విధానం విజయవంతమైతే రాయితీని నేరుగా రైతుల ఖాతాలో జమ చేస్తారు. జోగుళాంబ గద్వాల జిల్లాలోని 137 ఎరువుల దుకాణాలలో పీవోఎస్ మిషన్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం క్రిబ్‌కో, నాగార్జున కంపెనీలకు బాధ్యతలు అప్పగించింది. అయితే ఇప్పటి వరకు 79 పీవోఎస్ మిషన్‌లు మాత్రమే డీలర్లు దుకాణాల్లో ఏర్పాటు చేశారు.

అక్రమాలకు కళ్లెం..

కంపెనీలు ఓ వైపు అక్రమ మార్గాల గుండా రాయితీలు పొందడంతోపాటు డిమాండ్ ఉన్న ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నాయే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఎన్నో అక్రమాలు ప్రభుత్వం దృష్టికి రావడంతో వీటికి చెక్ పెట్టేందుకుగాను రైతులు కొనుగోలు చేసే ఎరువులకు ఆధార్‌ను అనుసంధానం చేయాలని నిర్ణయించింది. కంపెనీల మాయజాలం కారణంగా ప్రభుత్వ ఖజానాకు ఏటా వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ఆధార్ అనుసంధానంతో విటిని అరికట్టడానికి ప్రభుత్వానికి అవకాశం ఏర్పడింది.

మీజిల్స్‌రూబెల్లా వ్యాక్సిన్ చిన్నారులకు వరం

● ఇటిక్యాల ఎంపీటీసీ జనార్ధన్‌రెడ్డి

ఇటిక్యాల: తట్టు మహమ్మారి నుంచి చిన్నారులను కాపాడేందుకు ప్రభుత్వం మీజిల్స్‌రూబెల్లా వ్యాక్సిన్ ఇవ్వడం ఎంతో ప్రయోజనకరమని ఇటిక్యాల ఎంపీటీసీ జనార్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇటిక్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో వైద్యసిబ్బంది ఏర్పాటు చేసిన మీజిల్స్‌రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమానికి హజరై ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బలరాం, వెంకోజీ, సికింధర్, వైద్యసిబ్బంది మనోరమ తదితరులు పాల్గొన్నారు.

మట్టి విగ్రహాల తయారీలో అవగాహన

అయిజ: మట్టి వినాయకుడి విగ్రహాల తయారీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రాథమికోన్నత పాఠశాల ప్రదానో పాధ్యాయుడు రవీందర్ మట్టి తెప్పించి విద్యార్థుల చేత విగ్రాహాలను తయారు చేపించారు.

నలుగురిపై కేసు నమోదు

అలంపూర్: మండల పరిధిలోని సింగవరం సమీపంలో తుంగభద్ర నదిలోని ఇసుకను తరలిస్తున్న 4ట్రాక్టర్లను పట్టుకుని వారిపై కేసులు నమోదు చేసి నట్లు అలంపూర్ ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న తాంద్రపాడుకు చెందిన విఘ్నేష్, మద్దిలేటి, శివశంకర్, పగిడాలకు చెందిన మహబూబ్ బాషలను అదుపులోకి తీసుకుని సోమవారం కోర్టులో హజరుపరిచారు. అలంపూర్ కోర్టు జడ్జీ రాధిక 14రోజుల రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

హరితహారాన్ని బాధ్యతగా తీసుకోవాలి

(ఆంధ్రజ్యోతి,గద్వాల): ప్రతిఉద్యోగి హరితహారాన్ని బాధ్యతగా గుర్తించి అందులో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ రజత్‌కుమార్ షైనీ అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం తన ఛాంబరులో హరితహారంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులకు ఇచ్చిన లక్ష్యం, సాధించిన ఫలితాలు మొత్తం ఎన్ని సైట్లకు జియోటాగింగ్ చేశారో వారితో చర్చించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంతమంది అధికారులు ఎంత చెప్పినప్పటికి నిర్లక్ష్యం వహిస్తున్నారనీ, వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. తెలంగాణ హరితహారంలో ప్రతి అధికారి బాధ్యతగా తీసుకుని చెట్లునాటే కార్యక్రమంలో పాలపంచుకుని వాటిని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమం కొన్ని శాఖలకు మాత్రమే పరిమితం కాదని, ప్రతి ఉద్యోగి ఇందులో భాగస్వామ్యమేనని ఆయన తెలిపారు.

మన నీళ్లకోసం మరో ఉద్యమం

- ఉమ్మడి జిల్లా ప్రజలు ఒకే గొంతుగా వినిపిద్దాం : రాఘవాచారి
- కేసీఆర్ కబంధహస్తాల నుంచి తెలంగాణను కాపాడుకుందాం : ఎమ్మెల్యే చిన్నారెడ్డి
- రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు

వనపర్తిటౌన్: మన నీళ్ల కోసం నిర్వాసితుల కోసం ఉమ్మడి జిల్లాలో మరో ఉద్యమాన్ని చేద్దామని, అన్ని జిల్లాల ప్రజలు ఒకే గొంతుకగా వినిపించి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే చిన్నారెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లాల కన్వీనర్ రాఘవాచారి, సీపీఎం జిల్లాకార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చిన్నారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహబూబ్‌నగర్‌కు ఎంపీగా పనిచేసి ఆర్‌డీఎస్, జూరాలకు జరుగుతున్న అన్యాయాన్ని గగ్గోలు పెట్టి ముఖ్యమంత్రి అయ్యాక మర్చిపోయారని విమర్శించారు. కృష్ణా నుంచి 3 వందల టీఎంసీల నీరు, గోదాముల నుంచి 7 వందల టీఎంసీల నీరే దిక్కు కాని కోటి ఎకరాలకు ఏ విధంగా ఇస్తారని ప్రశ్నించారు. నీటి పారుదల ఎక్కువగా ఉన్న పాలమూరు ఏవిధంగా ఇస్తారని ప్రశ్నించారు. నీటిపారుదల ఎక్కువగా ఉన్న పాలమూరుకే నీటి కేటాయింపు తగ్గించి మోసం చేస్తున్నారని తెలంగాణ వచ్చి మూడేళ్లు అయినా న్యాయం జరగడం లేదన్నారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే వెయ్యి కోట్ల కేటాయించి ఉంటే ఉమ్మడి జిల్లాలో ప్రాజెక్టులు పూర్తై సాగునీరందేదన్నారు. శ్రీశైలం ముంపు నిర్వాసితులకు 98 జీవో ప్రకారంగా ఉద్యోగాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇదే విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడమన్నారు. పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు విభాగాలుగా విభజించాలని కోరారు. నిర్వాసితుల కోసం భూమికి భూమి, ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఉమ్మడి జిల్లా భవిష్యత్తు కోసం అవినీతి అక్రమాలకు తావులేకుండా నిర్వాసితులందరికి న్యాయం జరిగేందుకు పోరాడుదామని అన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మా ట్లాడుతూ భూసేకరణ చట్టం 2013నే అమలు పర్చాలని అన్నారు. గజ్వేల్‌లో భూ నిర్వాసితులకు ఒక రేటు ఇక్కడ ఒకరేటు ఇచ్చి వ్యత్యాసాలు చూపిస్తున్నారని మండి పడ్డారు. సీపీఐ కార్యదర్శి డీ. చంద్రయ్య, టీడీపీ జిల్లా కన్వీనర్ రాములు, మున్సిపల్ వైస్ చైర్మన్‌బి. కృష్ణ, జేఏసీ కన్వీనర్ వేణుగోపాల్, మురళీధర్‌గుప్తా, ఎమ్మార్పీఎస్ నాయకులు కోళ్ల వెంకటేష్, జడ్పీటీసీ వెంకటయ్య, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

సాగునీటి సాధన కోసం 28న ధర్నా

- మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి

కల్వకుర్తిఅర్బన్: సాగునీటి సాధన కోసం కల్వకుర్తి ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించ నున్నట్లు జేఏసీ నేత, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం జేఏసీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. అనంతరం ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డి మాట్లాడుతూ.. హక్కుగా రావాల్సిన సాగునీటి సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ నెల 19 నుంచి 27వరకు కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి 28న ఆర్డీఓ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం వినతి పత్రం అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నల్గొండ జిల్లాకు సాగు నీరు తరలించేందుకు ఇతర మార్గాలు ఉన్నప్పటికీ నార్లపూర్ రిజర్వాయర్ నుంచి నీరు తరలించేందుకు ఎందుకు ఆలోచిస్తుందని ప్రశ్నించారు. కరువు కాటకాలతో తల్లడిల్లుతున్న పూర్వపు పాలమూరు జిల్లాకు హక్కుగా రావాల్సిన నీటిని ప్రభుత్వం అందించాలని ఆయన కోరారు. ఆగస్టు 28న ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు బాలస్వామిగౌడ్, వెంకట్ గౌడ్, ఆంజనేయులు, వెంకటయ్య, జంగయ్యగౌడ్, విష్ణు, బ్రహ్మం, పలువురు నాయకులు ఉన్నారు.

మండల సమావేశంలో నాయకుల వాగ్వాదం

- ట్రాన్స్‌కో ఏఈపై సభ్యుల ఆగ్రహం
- ఏమి చెప్పలేక పోయిన ఎంపీపీ

కొత్తకోట: మండల ప్రజా పరిషత్ సర్వసభ సమావేశంలో నూతన సంప్రాదాయం నెలకొనడంతో సర్వత్రా విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. సోమవారం ప్రజా పరిషత్ కార్యాలయంలోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో ఎంపీపీ గుంత మౌనిక అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించగా జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ పీజే. బాబు, మదనాపురం మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ, సీడీసీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. మండల పరిషత్ చరిత్రలో ఏన్నాడు లేని విధంగా అధికార పార్టీ సభ్యుడు ప్రశ్నిస్తే అదే పార్టీకి చెందిన మరో సభ్యుడు ఎదురు ప్రశ్నించడంతో వాగ్వివాదం నెలకొంది. విద్యుత్‌ స్తంబాలు, తీగలు, ఇతర సామగ్రి అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నావని నాటెల్లి సర్పంచు ఎద్దుల నాగేష్, బీసుపల్లి నాయుడు ఏఈ రామకృష్ణను ప్రశ్నించారు. అదే సందర్భంలో అజ్జకోలు సర్పంచు విజయేందర్‌రెడ్డి ప్రతి సమావేశంలో సమాధానం చెప్పి తప్పించుకోవడం తప్ప సమస్యలను పరిష్కరించడం లేదంటు నిలదీశారు. దీంతో సింగల్ విండో చైర్మన్ సురేంద్రనాథ్ రెడ్డి సర్పంచులు గ్రామాల్లో అక్రమ విద్యుత్ కనెక్షన్స్ తొలగించాలని ఎదురు ప్రశ్నించారు. దీంతో సర్పంచులకు విండో చైర్మన్‌ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం అజ్జకోలు ఎంపీటీసీ కృష్ణయ్య యాదవ్ ఆసుపత్రుల్లో పాము కాటు మందులు లేక పోవడంతో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అన్నదమ్ములు మృతి చెందారని మాట్లాడుతుండగానే రామకృష్ణపూర్ సింగల్ విండో చైర్మన్ గిన్నె శ్రీనివాస్‌రెడ్డి అడ్డుతగిలారు. కృష్ణయ్యకు మద్దతుగా ఎంపీటీసీలు తిరుపతయ్య, బాబు రెడ్డి, సుదర్శన్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో వాగ్వాదం చేశారు. మాటల యుద్ధం ఎక్కువ కావడంతో కొత్తకోట సర్పంచు చెన్న కేశవరెడ్డి అందరిని శాంతింపజేశారు. శంకరసముద్ర ఎడమ కాలువకు సాగు నీరు అందించాలని వైస్ ఎంపీపీ బాలరాజు సభ దృష్టికి తేగా సర్పంచు చెన్నకేశవరెడ్డి కలెక్టర్, తహసీల్దార్లకు ఫిర్యాదులు చేస్తే నీళ్లు వస్తాయా అనడంతో కొంత సేపు మాటల యుద్దం సాగింది. సమావేశానికి హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకొనుటకు కలెక్టర్‌కు నివేధిక పంపాలని తీర్మానం చేశారు. హాజరైన సభ్యులు, అధికారులు మాత్రం అధిపత్య పోరు కోసం నాయకుల వాగ్వాదం చేసుకుంటున్నారని గుసగుసలు వినిపించాయి. సమావేశంలో ఎంపీడీవో సుదర్శన్, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీకాంత్, ఎంపీటీసీలు జయంతి, సంజీవులు, మన్నెమ్మ, సుజాత, కొండమ్మ, సత్యమ్మ, కో ఆప్షన్ సభ్యుడు గని, సర్పంచులు రాజేశ్వరమ్మ, సుమిత్ర, సునిత, పుష్పలత, మాసన్న, చంద్రకళ, శాంతన్న తదితరులు ఉన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంపీపీ గుంత మౌనిక

ఆటా అవార్డుకు ఎంపికైన శివ

కల్వకుర్తిఅర్బన్: కల్వకుర్తి పట్టణంలోని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ ఆటా ఇండియా జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. ఆటా జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు నుంచి ఎంపికైనట్లు ఆహ్వానం అందింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందున్న శివకుమార్ అక్టోబర్ 8న భద్రచాలంలో జరిగే కార్యక్రమంలో అవార్డును తీసుకోనున్నారు. అవార్డు దక్కడం పట్ల సంఘం సభ్యులు శివను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

ఉపాధి ఏపీఓపై ఫిర్యాదు

ఇటిక్యాలరూరల్ : మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీఓ రామమహేశ్వర్‌రెడ్డికి ఉపాధి ఏపిఓ కరుణశ్రీ పై ధర్మవరం గ్రామానికి చెందిన రైతు నారాయణరెడ్డి ఫిర్యాదు చేశారు. తమ పొలంలో రెండు నెలల క్రితం టేకు మొక్కలు నాటిన వేతనాల కోసం ఏపీఓను సంప్రదించగా ఆమె నిర్లక్ష్య సమాధానం ఇచ్చిందని పైగా కలెక్టర్‌కు కూడా చెప్పుకోవంటూ హెచ్చరించిందని రైతులకు నిర్లక్ష్య సమాధానం ఇస్తున్న ఏపీఓ పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీఓ వివరణ కోరగా ఏపీఓతో మాట్లాడి బిల్లులు వచ్చే విధంగా చూస్తామని తెలిపారు.

ఆడ పిల్లలను సంరక్షిద్దాం

- బేటీ బచావో - బేటీ పడావో రాష్ట్ర చైర్‌పర్సన్ విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

కొత్తకోట: దేశంలో పుట్టిన ఆడ పిల్లలందరిని సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని బేటీ బచావో - బేటీ పడావో రాష్ట్ర చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. కొత్తకోటకు ఆకస్మికంగా వచ్చి సోమవారం బీజేపీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి గృహంలో జాతీయ దళిత మోర్చ నాయకులురాలు రజీని రెడ్డి, కార్యవర్గ సభ్యుడు రాజవర్ధన్ రెడ్డితో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. గత ప్రభుత్వాల హయాంలో అమ్మాయి కుటుంబానికి భారంగా ఉంటుందని కొందరు అమ్ముకుంటే, మరికొందరు భ్రూణహత్యలు చేసేవారన్నారు. అలాంటి పరిస్థితి ఇక ఉండోద్దని ప్రధాని నరెంద్రమోదీ గర్భిణుల కోసం ప్రత్యేకంగా సుకన్య సంవృద్ధి యోజన పథకం ప్రవేశ పెట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాట వరుసకైనా కేంద్రం నిధులు ఇస్తుందని చెప్పకుండానే కేసీఆర్ కిట్ పేరుతో ప్రచారం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లకు రూ. 43 వేల కోట్లు మంజూరు చేయగా ఎక్కడ కూ డా ప్రధాని పేరు చెప్పకుండా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశా రు. అంగన్‌వాడీ పిల్లలకు, కిషోర బాలికలకు ఇచ్చే పౌష్టికాహారం నేడు టీఆర్ఎస్ ప్రభుత్వంలో కనబడకపోవడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 105 పథకాలను గ్రామీణ ప్రాంత ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భాద్యత కార్యకర్తలపై ఉందని వివరించారు. వనపర్తి జిల్లా కన్వీనర్ పబ్బ నరేందర్‌గౌడు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగభూషణ్ గౌడు, బుడ్డన్న, కొత్తకోట, మదనాపురం మండలాల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మాధవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దాసరి సురేష్, వనపర్తి శ్రీనువాస్ రెడ్డి, శ్రీనువాసాచారి, ప్రవీణ్ కుమార్, మన్నెం యాదవ్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

వసతి గృహం పరిశీలన



విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారి

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేట గ్రామంలోని బీసీ వసతి గృహాన్ని సోమవారం జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీరాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వసతి గృహంలో మౌళిక వసతులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవని, రాత్రి వేళల్లో మరుగుదొడ్డికి వెళ్లాల్సి వస్తే.. తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని అధికారి శ్రీరాములుకు తెలిపారు. వసతి గృహానికి ప్రహరి లేదని, రాత్రి వేళ ల్లో భయం భయంగా ఉంటుందని విద్యార్థులు అధికారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారి తనిఖీ సమయంలో వార్డెన్ కృష్ణమాచారి లేకపోవడం పట్ల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకుంటానని ఆయన పేర్కొన్నారు. అధికారి వెంట వీఆర్‌ఓ మురళీ, వసతి గృహ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గిన్నీస్ బుక్ రికార్డు కోసం సైకిల్ యాత్ర

వనపర్తిఅర్బన్: హైదరాబాద్‌కు చెందిన సందీప్ గిన్నీస్ బుక్ రికార్డు కోసం సైకిల్ యాత్ర చేపట్టారు. అందులో భాగంగా సోమవారం సాయంత్రం వనపర్తికి చేరుకున్నారు. గతంలో 15000 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టిన గిన్నీస్ బుక్ రికార్డును బద్దలుకొట్టేందుకు తాను సైకిల్ యాత్ర చేపటినట్లు తెలిపారు. ఇప్పటికే 13వేల 400 కిలోమీటర్లు పూర్తి చేశానని తొందరలోనే దాన్ని అధిగమిస్తానని అన్నారు. 29 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలు చుట్టి వచ్చానని ఇంకా రెండు రాష్ట్రాల్లో రికార్డును అధిగమిస్తానని తెలిపారు. సందీప్‌ను వికాస తరంగణి బృందం వారు వెంకటేశ్వర దేవాలయంలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో కురుమూర్తి, శిల్పారెడ్డి, వంశీధర్‌రెడ్డి, ప్రమీళమ్మ, ఎంపీడీవో సుజాత ఉన్నారు.

నేడు జానపద కళాకారుల జనజాతర

(ఆంధ్రజ్యోతి , గద్వాల) : ప్రపంచ జానపద దినోత్సవం సందర్భంగా గద్వాల జిల్లాలోస్థానిక జానపద కళాకారులచే జానపద జాతరను ఈనెల 22న ఘనంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ రజత్‌కుమార్ షైనీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 22న బాలభవన్‌లో సాయంత్రం 6నుంచి రాత్రి 10గంటల వరకు ఉంటాయని కలెక్టర్ తెలిపారు.

కొండాపురం పాఠశాలలో సమావేశం

కేటీదొడ్డి: మండల పరిధిలోని కొండాపురం ప్రాథమిక పాఠశాలలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సురేష్, జీహెచX ఎం శ్రీనివాస్‌గౌడు హాజరై పలు విషయాలపై చర్చించారు. ఐఈసీ అమలు చేయాలని విద్యార్థులను గ్రూపుగా విభజించాలని తెలిపారు. ప్రతి పిల్లవాడికి ఫైల్ మెయింటెనెXస్ ఉంటుందని, అందులో ఆ విద్యార్థి ప్రతిభ పొందుపర్చాలని ఎల్ ఈసీ, త్రీఆర్స్‌పై కూడా ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం వంట ఏజెన్సీ మహిళలకు వర్క్ యూనిఫాం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచX ఎం అబ్దుల్‌హమీద్, సీఆర్‌పీ యుగేందర్, మండలంలోని ఉపాధ్యాయులు, విద్యావాలంటీర్లు పాల్గొన్నారు.

నందిన్నెలో స్వచ్ఛభారతX



బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్న సర్పంచX చిన్నభీమరాయుడు

కేటీదొడ్డి: మండల పరిధిలోని నందిన్నెలో సోమవారం గ్రామ సర్పంచX చిన్నభీమరాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛభారతX కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో డ్రైనేజీ కాల్వలను శుభ్రపరిచారు. చెత్త చెదారం లేకుండా శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. వర్షాకాలం కావడంతో ఎక్కడ కూడా నీరు నిల్వకుండా చూస్తున్నామని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని సర్పంచX తెలిపారు. గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కొండాపురంలో మండల స్థాయి ఉపన్యాస పోటీలు

కేటీదొడ్డి: మండల పరిధిలోని కొండాపురం జిల్లా పరిషతX ఉన్నత పాఠశాలలో సోమవారం నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో జోగుళాంబ గద్వాల జిల్లా సుస్థిర అభివృద్ధి అనే అంశంపై మండల స్థాయి ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 5 పాఠశాలల నుండి 10 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో మొదటి బహుమతి కొండాపురం విద్యార్థి మధు, ద్వితీయ బహుమతి చింతలకుంట విద్యార్థిని భీమేశ్వరీ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రతాప్, రెడ్యానాయక్, నారాయణ, వినయ్, భాస్కర్‌రెడ్డి, వెంకటేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమావాస్య పూజలు



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

గట్టు: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సోమవారం అమావాస్య సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాస అమావాస్య కావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. గట్టు గండి ఆంజనేయస్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన రాజన్నగౌడు దంపతులు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. మాచర్ల గ్రామంలోని పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. బల్గెర దిగంబర స్వామి ఆలయంలో అమావాస్య పూజలు నిర్వహించి అన్నదానం చేపట్టారు. యర్రగట్టు తిమ్మప్పస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

మండల పరిషత్‌కు నిధులు కేటాయించాలి

- స్థానిక సంస్థలకు అధికారాలు కేటాయించాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి పలు తీర్మానాల ప్రతిపాదన
- మండల పరిషత్‌లో ఎంపీపీ ఎంఏ సుభాన్



మాట్లాడుతున్న ఎంపీపీ సుభాన్

గద్వాల రూరల్: మండల పరిషతX కి నిధులు కేటాయించాలని గద్వాల మండల పరిషత్ ఎంపీపీ ఎంఏ సుభాన్ అన్నారు. సోమవారం ఆయన అధ్యక్షతన మండల పరిషతX సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన ఎంపీపీ అయినప్పటికీ నిధులు లేక సమస్యలను పరిష్కరించలేని స్థితిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యవర్గం పలు తీర్మాణాలను చేసి వాటిని అమలు పరచాలని నివేదించింది. స్థానిక సంస్థలకు అధికారాలను బదలాయింపు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నేరుగా మండల పరిషత్‌కు రూ. కోటి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల పరిషత్ బడ్జెట్‌ను జిల్లా పరిషత్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని తీర్మాణించారు. అదే విధంగా జిల్లా అధికారులు ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక సంస్థల సభ్యులకు ప్రోటోకాల్ ప్రకారం గౌరవించాలని వారు కోరారు. అంతకు ముందు మండల అధికారులు వారి శాఖలపై నివేదికలను సభకు సమర్పించారు. ఆర్‌డబ్ల్యూయస్‌లో మిషన్ భగీరథ, ఇంట్రా విలేజ్ పనులలో గ్రామాలలోని సీసీ రోడ్లను ధ్వంసం చేస్తున్నారని తిరిగి వాటిని ఎవరు నిర్మిస్తారని ఏఈ నూర్‌ను నిలదీశారు. ఐదు నెలల క్రితమే రూ.4కోట్లతో సీసీ రోడ్లు వేశామని వాటిని ధ్వంసం చేస్తే సహించేది లేదని ఎంపీపీ హెచ్చరించారు. వ్యవసాయ శాఖ సమీక్షలో ఏఓ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతు సమగ్రసర్వేలో 13,590 మంది రైతులను గుర్తించామని వారి వివరాలను కంప్యూటర్లలో నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో నరేందర్ కుమార్, తహసీల్దార్ రాజు, ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి, ఏఈ బషీర్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీకి తరలిన సీపీఎం, సీపీఐ నాయకులు

గద్వాలఅర్బన్: హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఉన్న ధర్నాచౌక్‌ను కొనసాగించాలని అఖిల పక్షం ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద చేపట్టిన ధర్నాకు గద్వాల నుంచి సీపీఎం, సీపీఐ నాయకులు తరలివెళ్లారు. వారిలో సీపీఎం కార్యదర్శి ఎ.వెంకటస్వామి, సీపీఐ కార్యదర్శి ఆంజనేయులు, ఉప్పేరు నర్సింహా, వివి నర్సింహా తదితరులు ఉన్నారు.

నిరవధిక సమ్మెకు సెర్ఫ్ ఉద్యోగులు

గద్వాలటౌన్: మండల సమాఖ్యలో పనిచేస్తున్న సెర్ఫ్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు. తమ డిమాండ్ల సాధన కోసం తాము సమ్మె బాట పట్టినట్లు సోమవారం గద్వాల ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. 12 సంవత్సరాలుగా చాలి చాలని జీతంతో అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్ స్థాయి పనులు చేస్తున్న తమకు మూడేళ్లుగా ప్రభుత్వం తగిన ఫలితాన్ని ఇవ్వడం లేదన్నారు. ఈ క్రమంలోనే తాము మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సార్వత్రిక నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు తెలిపారు. తదితర సమస్యలను పదిహేను రోజుల్లోగా పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.

ఎల్కూరు ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీ

మల్దకల్: మండల పరిధిలోని ఏల్కూరు ఉన్నత పాఠశాలలో సోమవారం జిల్లాలో సుస్థిర అభివృద్ధి అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన పోటీని నిర్వహించారు. కార్యక్రమం నడిగడ్డసోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలో 9 పాఠశాలల నుండి 18మంది విద్యార్దులు హాజరుకాగా వీరిలో అమరవాయి పాఠశాలకు చెందిన ఆకాంక్ష ఎల్కూరు పాఠశాలకు చెందిన తిమ్మప్పలు జిల్లా స్ధాయికి ఎన్నికైనట్లు నిర్వహకులు తెలిపారు. వీరు ఈనెల 23న జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర రావు లక్ష్మీనారాయణరావు, శైలజ జయమ్మలతో పాటు సోషల్ ఫోరం ఉపాధ్యాయులు చంద్రసేనారెడ్డి, రవిప్రకాశ్‌రెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

ఫుట్‌బాల్ క్రీడలో నైపుణ్యం కల విద్యార్థులు జిల్లా స్థాయి ఎంపిక కోసం ఈ నెల 24న మల్దకల్ ఫుట్‌బాల్ క్రీడా మైదానంలో నేరుగా సంప్రదించాలని మండల విద్యాశాఖాధికారి స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ విభాగంలో పాల్గొనదలచినవారు 01.01.2001 లోగా పుట్టిన వారై ఉండాలని, జూనియర్ విభాగంలో పాల్గొనదలచినవారు 01.01.2004లోగా జన్మించి ఉండాలని అన్నారు. అర్హులైన వారు పాఠశాల బోనఫైడ్ సర్టిఫికెట్‌పై ప్రధానోపాధ్యాయుడి సంతకం, ఆధార్‌కార్డు తీసుకొని నేరుగా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు 9948806338, 9440081152 నంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

కవులను సన్మానించడం సంస్కృతిలో భాగం

మార్కెట్ యార్డు చైర్‌పర్సనX బండ్లలక్ష్మీదేవి



మాట్లాడుతున్న చైర్‌పర్సనX బండ్లలక్ష్మీదేవి

గద్వాలటౌన్: కవులు, కళాకారులను ప్రోత్సహించడమే కాదు, తగిన రీతిలో సన్మానించడం అనాదిగా వస్తున్న ఆచారమని గద్వాల మార్కెట్ యార్డు చైర్‌పర్సనX బండ్లలక్ష్మీదేవి అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని టీఎనX జీవో భవనంలో నిర్వహించిన కవి సమ్మేళనాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. జాగృతి ఆధ్వర్యంలో కళాకారులను, కవులను సన్మానించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజా చైతన్యంలో కవులకు ఉన్న స్థానం వెల కట్టలేనిదన్నారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు వెంగల్‌రెడ్డి మాట్లాడుతూ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశం మేరకు తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్, ప్రముఖ కవి కాళోజి నారాయణరావుల జయంతోత్సవాల పేరుతో కవి సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లో ఇప్పటికే 27చోట్ల సమ్మే ళనం నిర్వహించామన్నారు. దాదాపు 100కు పైగా కవుల సమ్మేళనంలో పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో చీర్ల శ్రీనివాసులు, ఉమాదేవి తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న టీకా కార్యక్రమం

మల్దకల్: మల్దకల్ మండలంలో తట్టు రుబెల్లా టీకా కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది. సోమవారం మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థులకు టీకాలను వేసినట్టు సూపర్‌వైజర్ శ్యాంసుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పోటీల్లో పాల్గొని ప్రతిభను నిరూపించుకోవాలి

జడ్పీటీసీ బాసు శ్యామల

గట్టు: విద్యార్థులు పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను నిరూపించుకోవాలని గట్టు జడ్పీటీసీ బాసుశ్యామల, హన్మంతు పేర్కొన్నారు. సోమవారం నడిగడ్డ తెలంగాణ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలను మాచర్ల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలకు మండలంలోని అన్ని ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని ఉప న్యాసాలు ఇచ్చారు. చిన్నప్పటి నుండే ఇలాంటి పోటీల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని త ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉపన్యాసకులుగా ఎదిగే అవకాశం ఉంటుందని కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ పోటీలో జిల్లా పరిషతX హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచX పద్మమ్మ, ఎస్.విజయ్ కుమార్, వైస్‌ఎంపీపీ విజయ్, సర్పంచX రాజశేఖర్, ఉపా.ధ్యాయులు కర్రెప్ప, జాకీర్‌హుస్సేనX , ఆంజనేయులు రామచంద్రుడు, చంద్రశేఖర్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఈయూ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

గద్వాల అర్బన్: ఎంప్లాయిస్ యూనియనX ఆధ్వర్యంలో మంగళవారం ఒక రోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డివి జనX అధ్యక్షుడు శ్రీధర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక డిపో ఆవరణలో ఈ నిరాహార దీక్ష చేపడుతున్నామన్నారు.

కల్తీ కల్లు అమ్ముతున్న వారిపై కేసులు

కేటీదొడ్డి: మండల పరిధిలోని గంగనపల్లి, పాతపాలెం గ్రామాల్లో కల్తీ కల్లు అమ్ముతున్న ముగ్గురిపై ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి కేసు నమోదు చేశారు. ఆయా గ్రామాలలో ఆదివారం సాయంత్రం పోలీసులు కల్లు డిపోలను తనిఖీ చేశారు. పాతపాలెంలో శ్రీనివాస్‌గౌడు, వెంకన్న గౌడులు, గంగనపల్లిలో హనుమంతు కల్తీ కల్లును అమ్ముతుండగా వారిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేని కల్లు అమ్ముతున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

ఆంధ్రజ్యోతి 6
అలంపూర్
జోగులాంబ గద్వాల ● మంగళవారం 22 ఆగస్టు 2017
• అలంపూర్ • మానవపాడు • ఇటిక్యాల • అయిజ • వడ్డేపల్లి • రాజోలి • ఉండవల్లి

ఇసుక ట్రాక్టరు పట్టివేత


ఉండవల్లి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్న కానిస్టేబుల్లు శ్రీనివాసులు, నర్సింహ్మ సోమవారం తెల్లవారుజామున తుంగభద్ర నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టరు ఏపి22 టివి 5853గా గుర్తించి సీజ్ చేశారని తెలిపారు.

సినిమా గైడ్



భువనేశ్వర్	- లై
శివసాయి	- జయ జానకి నాయక
మాధవ్	- నేనే రాజు నేనే మంత్రి

కూరగాయల ధరలు



టమాట	50	చిక్కుడు	60
వంకాయ	60	ఉల్లి	40
కాకర	40	బీన్స్	60
బెండ	30	బీట్‌రూట్	60
దొండ	30	పచ్చిమిర్చి	40
ఆలు	30	క్యారెట్	80
క్యాబేజీ	30	ముల్లంగి	60
కాలీఫ్లవర్	50	బీరకాయలు	30
క్యాప్సికం	50	దోసకాయ	40

ఎరువుల దుకాణాలు తనిఖీ



ఎరువుల దుకాణాలు తనిఖీ చేస్తున్న ఏడీఏ ఖాద్రి

అయిజ: మండల పరిధిలోని వెంకటాపూర్ స్టేజి దగ్గర ఉన్న లోగల వ్యవసాయ ఎరువుల, పురుగుల మందుల దుకాణాలను అధికారులు సోమవారం తనిఖీ చేశారు. ఏడీఏ ఖాద్రి, అయిజ మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ మాట్లాడుతూ ఆంజనేయ ఫర్టిలైజర్స్ దుకాణంలో రూ. 6,14,880 లక్షల విలువగల మందులను, కిసాన్ అగ్రిమాల్‌లో రూ. 2,23,431 లక్షలు, మమత ట్రేడర్స్‌లో 8,16,460 అందులోనే వేరే రకం మందులు 79.440 విలువ గల ఎరువుల అమ్మకాలను నిలిపివేశారని వారు తెలిపారు.

పంట పరిశీలన..

అయిజ మండల పరిధిలోని యాపదిన్నెలో సాగవుతున్న పత్తి పంటను వ్యవసాయాధికారులు సోమవారం పరిశీలించారు. ఏడీఏ ఖాద్రి, మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ పరిశీలించి రైతులకు పంటలను సాగు విధానాలను వాటి సంరక్షణ పద్ధతులను వివరించారు.

కంటి రోగాలపై సమావేశం

వడ్డేపల్లి: శాంతినగర్‌లోని మహిళా సమాఖ్య భవనంలో పంచాయతీ కార్యకర్తలతో అధికారులు సోమవారం సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో కంటి సమస్యలున్న వారిని గుర్తించి చికిత్సకోసం సంబంధిత వైద్యశాలలకు పంపిస్తామని ఎంపీడీవో నర్సింహ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్వేతావాహనరెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ గోపాల్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తమ స్టాఫ్ నర్స్‌కు సన్మానం

అయిజ: అయిజ ప్రభుత్వాసుపత్రి స్టాఫ్ నర్స్ విజయ్‌కుమారిని ఉప్పల గ్రామస్థులు సోమవారం ఘనంగా సన్మానించారు. ప్రభుత్వాస్పత్రిలో ఎక్కువ సంఖ్యలో కాన్పులు చేసినందుకుగాను ఆమెను ప్రభుత్వం ఉత్తమ స్టాఫ్‌నర్స్‌గా గుర్తించి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, కలెక్టర్ రజత్‌కుమార్‌షైనీలు జోగులాంబగద్వాల జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంX జయమ్మలక్ష్మన్న, డాక్టర్ మాల కొండయ్య ఉన్నారు.

సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

అయిజ: అయిజలో 33 కేవి సబ్‌స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని అధికారులు సోమవారం పరిశీలించారు. ఎంపీపీ సుందర్‌రాజ్, నగరపంచాయతీ చైర్మన్ రాజేశ్వరీ, విద్యుత్ శాఖ అధికారి విలియంకేరీ తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న స్థలాన్ని పరిశీలించారు.

ఎదుగుదల లోపించిన పిల్లలకు చికిత్స

మానవపాడు: మండల కేంద్రలోని ఎదుగుదలలేని పిల్లలకు భవిత కేంద్రంలో ప్రతి రోజు విద్యతో పాటు ప్రతి మంగళవారం ప్రత్యేక చికిత్స నిర్వహించనున్నట్లు భవిత అధికారులు ప్రియదర్శిణి, రంగప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాలోని ఏడాది నుంచి 14 సంవత్సరాలలోపు మానసిక, ఎదుగుదల మాటలు, చెవిటిగల పిల్లల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు తెలిపారు.

అభ్యసనాభివృద్ధి కార్యక్రమాల పరిశీలన

అయిజ: విద్యార్థుల అభ్యసనాభివృద్ధి కార్యక్రమాల (త్రీఆర్) అమలు తీరును స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మేరమ్మ సోమవారం పరిశీలించారు. అయిజ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల పరిధిలో గల బాలికల ప్రాథమిక, హరిజనవాడ పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుభాX, ఆంజనేయులుగౌడు, సిఆర్పీ తిరుమలేష్ పాల్గొన్నారు.

తుంగభద్ర నది బ్రిడ్జి పనుల...

అలంపూర్: తుంగభద్ర నది బ్రిడ్జి పనులను గ్రామ సర్పంచు జయరాములు, తెలంగాణ విద్యామండలి వైస్‌ఛాX్సలర్ వెంకటాచలంలు పరిశీలించారు. బ్రిడ్జి పనులు సెప్టెంబరు చివరి వరకు పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు చెప్పారు. నది అవతలి గ్రామాలైన జిల్లెలపాడు, ర్యాలంపాడు, సుల్తానాపురం గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు.

ఆగిన ఉత్తరాలు



సమ్మెలో కూర్చున్న తపాలా సిబ్బంది,



సిబ్బంది లేకపోవడంతో తానే పనులు చేసుకుంటున్న అధికారి

అయిజ: గ్రామీణ తపాలా పోస్ట్ల్ సిబ్బంది నిర్వహిస్తున్న సమ్మెతో పోస్టాఫీసుల్లో జరగాల్సిన కార్యకలాపాలన్నీ స్తంభించిపోతున్నాయి. దీంతో సామాన్యులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈనెల 16 నుంచి పోస్టల్ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. దీంతో ప్రజలు అవస్థల పాలవుతున్నారు.

అందని పెన్షన్లు..

ఈ సమ్మెతో పెన్షన్ల పంపిణీ ఆగింది. ప్రతి నెల 5 లోపు పోస్టల్ ద్వారా అందాల్సిన పెన్షన్లు అందక వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వీరికి పోస్టల్ ద్వారా పెన్షన్లను పంపిణీ చేస్తుండటంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

కూలి, ఉత్తరాల పంపిణీ..

ఉపాధి కూలీలకు పోస్టల్ ద్వారానే కూలి చెల్లిస్తున్నారు. దీంతో వారి కుటుంబం గడవటం కష్టంగా మారిందని కొంత మంది కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉత్తరాల పంపిణీ సైతం నిలిచిపోయింది. ప్రజలకు చేరాల్సిన ఉత్తరాలు చేరకుండా పోతున్నాయి.

డిమాండ్ల సాధనకై సమ్మె..

తమ న్యాయపరమైన డిమాండ్ల సాధనకే సమ్మె చేస్తున్నామని గ్రామీణ తపాలా ఉద్యోగులు రఘు, రవి, బషీర్, ఉస్మాన్, ఈదన్న, నర్సింహరెడ్డి, నర్సన్న తెలిపారు. వారు మాట్లాడుతూ 8 గంటల పని కల్పించి తమను రెగ్యులర్ చేయాలన్నారు. తమకు పెన్షన్ పొందే అవకాశం, ఉద్యోగ భద్రత పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ సమ్మె చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

ఆలయాల్లో పూజలు

● పోటెత్తిన భక్తజనం



బీచుపల్లి ఆలయాల్లో పూజలు చేస్తున్న భక్తులు

ఇటిక్యాల: బీచుపల్లి పుణ్యక్షేత్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో సోమవారం పూజలు చేశారు. పవిత్ర మాసంలో ఉపవాసదీక్షతో పూజలు చేస్తే సకల సంపదలతో పాటు పుణ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. మండలంలోని ఇటిక్యాల, కొండేరు, ధర్మవరం, వల్లూరు, చాగాపురం, సాతర్ల గ్రామాల్లో మహిళలు ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని పూజలు చేశారు.

అయిజలో..

అయిజ: అయిజలోని పలు ఆలయాల్లో భక్తులు అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణమాసం చివరి రోజు, అమావాస్య, సోమవారం, సూర్యగ్రహణం ఈ నాలుగు ఒకే రోజు రావటంతో అధిక సంఖ్యలో భక్తులు పూజలు నిర్వహించారు.

హోమాలు, అభిషేకాలతో ఆలయానికి ఆదాయం

అలంపూర్: ఐదవ శక్తిపీఠం అలంపూర్ జోగులాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలకు సోమవారం అమావాస్య ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయంలో87 చండీహోమాలు నిర్వహించగా రూ.65,250, స్వామి వారి ఆలయంలో 130 అభిషేకాలతో రూ. 26,000లు దేవాలయానికి ఆదాయం సమకూరింది. సోమవారం అమ్మవారి, స్వామి వారి ఆలయాల్లో ఆలయానికి రూ.91,250లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో గురురాజా తెలిపారు.

వర్షం కోసం పూజలు

వడ్డేపల్లి: మండల పరిధిలోని రామాపురం గ్రామంలో సోమవారం వర్షం కురవాలంటూ రైతులు పూజలు చేశారు. నదిజలాలను తీసుకువచ్చి గ్రామంలోని శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో అభిషేకం చేసి పూజలు చేశారు.

భక్తులకు అన్నదానం ..

ఉండవల్లి: మండల పరిధిలోని డి. బూడిదపాడు ఆంజనేయస్వామి ఆలయానికి సోమవారం శ్రావణమాస అమావాస్య సందర్భంగా భక్తులకు జలగం రాంమోహన్ అన్నదానం ఏర్పాటు చేశారు.

ఆంజనేయస్వామి ఆలయంలో..

రాజోలి: మండల కేంద్రంలో ప్రాచీన కాలంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం నిర్వహించారు.

ప్రాణాంతకమైన వ్యాధులను తరిమికొడదాం

ఉండవల్లి: తట్టు, రూబెల్లా వంటి ప్రాణాంతకరమైన వ్యాధుల కుఎంఆర్ వ్యాక్సిన్ ద్వారా నివారించాలని మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అలంపూర్ చౌరస్తా, విశ్వశాంతి పాఠశాల, వివేకానంద పాఠశాల, పుల్లూరు గురుకుల పాఠశాల, ప్రాథమిక పాఠశాల, జడ్పీహెచ్ఎస్‌కలుగొట్ల, మెన్నిపాడు పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టారు.

రాజాపూర్‌లో రూబెల్లా ర్యాలీ

అయిజ: రూబెల్లా టీకా పై అవగాహన కల్పించడానికి మండల పరిధిలోని రాజాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అంగXవాడీ టీచర్స్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కాంప్లెక్స్ గదులకు వేలం పాట

అలంపూర్: మేజర్ గ్రామపంచాయతీ అలంపూర్‌లోని కాంప్లెక్స్ గదులకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ ఈఓ శ్రీనివాసులు తెలిపారు. గత సంవత్సరం రెండు కాంప్లెక్స్ గదులకు రూ.6100, మరో గదికి రూ.5500లు వేలం పాట పాడినట్లు తెలిపారు. ఈసంవత్సరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధిక వేలం పాట పాడిన వారికి కాంప్లెక్స్ గదులు కేటాయించడం జరుగుతుందని ఈఓ తెలిపారు.

• ఇంటర్వ్యూ

సాగుపై అవగాహన కల్పించాలి

● రైతు సంఘం మండల ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి



అయిజ టౌన్: లక్షల మంది రైతులు సీడ్ పంటను సాగు చేసుకు నెందుకు ఆసక్తి చూపుతున్నారు. ఆర్గనైజర్లు రైతులకు మంచి విత్తనాలు ఇచ్చి ఆర్థికంగా సహకరించి సాగుపై అవగాహన కల్పించి రైతు అభ్యున్నతికి సహకరించాలని రైతు సంఘం ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆర్గనైజర్లకు సూచించారు.

మద్దతు ధర రావాలంటే ఏం చేయాలి

పండించిన పంటను సరిపడ ధాన్యాన్ని దేశంలో ఉంచుకుని మిగతాది విదేశాల్లో సరఫరాచేస్తే గిట్టుబాటు ధర వచ్చే అవకాశ ముంటుంది.

ప్రభుత్వంపై మీ అభిప్రాయం

ప్రభుత్వం అక్రమాలకు తావివ్వకుండ, రైతుల సరైన సమయంలో పీఏసీఎస్ ద్వారా సబ్సిడీపై విత్తనాలు ఎరువులు అందించాలి. పంట ఖర్చులకు సీఎం ఎకరాకు రూ. 4 వేలు ఇస్తామనడం ఆనందదాయకం అది భూమిఉన్న ప్రతిరైతుకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలి.

వింగిదొడ్డి చెరువుపై మీ అభిప్రాయం?


ఎన్నో సంవత్సరాలుగా 500 ఎకరాలకు చెరువు సాగునీరు అందించింది. పైన డ్యాంలు నిర్మించిన తర్వాత చెరువుకు వరద నీరుతగ్గింది. 300 ఎకరాలకు కూడా సాగుకు నోచుకోవడంలేదు. ప్రభుత్వం జూరాల నీటితో చెరువును మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం కోసం రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసింది. మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణం పూర్తయితే 500 ఎకరాలకు సాగునీరు. అయిజ నగరపంచాయతీకి తాగునీటి సమస్యతీరుతుంది. ఇక్కడ పర్యాటక కేంద్రంగా ఏర్పడుతుంది.


దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతములు కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అను కూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.


మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అను కూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికే షన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలు వైన పత్రాలు చేతికి అందుతాయి.


సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబ డులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారా లకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజ కీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుం టారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్న నలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహ రించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పద వులు అందుకుంటారు.


మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దు బాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసు కుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తు వులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.


మీనరాశి:(ఫిబ్రవరి19-మార్చి20): భాగ స్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధి స్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసం బంధాలు విస్తరిస్తాయి. స్నేహసంబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జూరాల డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు

సాగునీటి నిలిపివేత

- అడ్డుకొనేందుకు రైతుల యత్నం
- వారబందీగా విడుదల

చేస్తామంటున్న అధికారులు


అధికారులతో వాదిస్తున్న రైతులు

ఆత్మకూర్: ఖరీఫ్ సాగుకు ఆదిలోనే ఆటంకం ఎదురైంది. రైతు ఇప్పుడిప్పుడే నారుమళ్ల పూర్తి చేసుకొని వరినాట్లు పెడుతుంటే జూరాల ప్రాజెక్టు అధికారులు సోమవారం వారికి షాక్ ఇచ్చారు. ప్రధాన ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ 0.1 నుంచి రామన్‌పాడు రిజర్వాయర్ వరకు ఉన్న డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సాగునీరు నిలిపివేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుటాహుటిన ఎగువ నుంచి ప్రాజెక్టుకు నీరు రావడం లేదని ఎడమ కాలువ అనుసంధానంగా ఉన్న డిస్ట్రిబ్యూ టరీ కాలువలకు నిలిపివేశారు. డీ -1, డీ -2, డీ -3, డీ- 4, డీ-5, డీ -6, డీ - 7 డిస్ట్రిబ్యూటరీ కాలు వతోపాటు డీవీ1, డీవీ2, డీవీ3 కాలువలకు సాగు నీరు నిలిపివేయడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.

అడ్డుకొనే ప్రయత్నం చేసిన రైతులు

జూరాల ప్రాజెక్టు అధికారులు ప్రధాన ఎడమ కాలువకు అనుసంధానంగా ఉన్న కాలువలకు సా గునీరు నిలిపివేస్తుండగా మూలమళ్ల, నందిమళ్ల గ్రామాల వద్ద ఉన్న రైతులు అధికారులతో వాగ్వా దానికి దిగారు. ఇప్పుడే పైర్లు వేసుకుంటున్నాం. అంతలోనే సాగునీరు నిలిపివేస్తే ఎలా అని అడ్డు కొనే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

అధికారుల తీరుపై రైతుల మండిపాటు

జూరాల ప్రాజెక్టులో నీరు తగ్గినప్పుడు ప్రధాన ఎడమ కాలువ ద్వారా దిగువకు పోకుండా తగ్గిం చాలని కానీ అనుసంధాన డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా సాగునీరు బంద్ చేస్తే ఎలా అని పలు గ్రామాల రైతులు అధికారుల తీరుపై మండిపడు తున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 316.64 నీటి లెవె ల్ ఉండగా ప్రధాన ఎడమ కాలువ ద్వారా 1.9 ఎ త్తు షట్టర్‌లను ఎత్తి 1200 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టులో నీరు అం దచేయాలంటే ఎడమ కాలువ ద్వారా దిగువకు ఎక్కువ పోకుండా ఆపుకోవాల్సిన అధికారులు పిల్ల కాలువలను బంద్ చేయిస్తే ఏం ప్రయోజనం ఉంటుందని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

వారబందీగా నీటి విడుదల....

ప్రాజెక్టులో నీటి లేని కారణంగానే డిస్ట్రిబ్యూటరీ కాలువలను బంద్ చేశామని, ఎగువ నుంచి ప్రా జెక్టు నీరు రావడం లేదు. ప్రధాన ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగిన డిస్ట్రిబ్యూటరీ కాలువలకు మాత్రం రెండు రోజులకు ఒక్కసారి వదిలే ప్రయత్నం చేస్తాం. రైతులు సహకరించాలి.

- శ్రీధర్, జూరాల ప్రాజెక్టు ఈఈ

రైతుల పక్షాన ఆందోళన చేస్తాం

ప్రధాన ఎడమ కాలువ ద్వారా అధికారులు ఇష్టానుసారంగా కిందికి సాగునీటిని వదులుతూ ఈ ప్రాంత రైతులను ఇబ్బందికి గురి చేయడానికి డిస్ట్రిబ్యూటరీ కాలువలు బంద్ చేయడం ఎంతవ రకు న్యాయమని టీడీపీ ఆత్మకూర్ మండల నాయకులు రామలక్ష్మారెడ్డి, బాలకిష్టారెడ్డి, ఎస్‌టీడీ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు అశ్వినికుమార్, పుట్నాల రమేష్, తిరుపతయ్యగౌడ్, సర్పంచ వెంకటేష్ ప్రశ్నించారు. వారబందీ పేరుతో ఆత్మ కూర్, అమరచింత మండలాల రైతులకు ఇబ్బంది కల్గించాలని చూస్తే వారిపక్షాన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. రైతులు వరినాట్లు పెట్టుకుంటున్న ఈ సమయం లో ప్రాజెక్టు చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా డిస్ట్రిబ్యూటరీ కాలువలు నిలిపివేసి వారబంది అనడం సిగ్గు చేటు అయిన విషయమని వారు పేర్కొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్ట్

గద్వాలక్రైం: జోగుళాంబ గద్వాల జిల్లాలో సోమవారం నలుగురు బెట్టింగ్ రాయుళ్లను అరె స్టు చేసినట్లు పట్టణ ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. గతంలో 15 మంది నిర్వాహకులను అరెస్టు చేసిన విషయం విదితమే. మొదట వేణు అపార్ట్‌మెంట్ లో ప్రధాన నిందితుడైన అయిజకు చెందిన రాఘ వాచారితో వీరికి సత్సంబంధాలుండి నిర్వాహకులు గా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించి వీరిని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం అరెస్టు చేసినవారిలో గద్వాలకు చెందిన ధన్ సింగ్, నరేష్ గౌడ్, అయిజకు చెందిన ఏబు, కర్నూల్‌కు చెందిన మాదవకృష్ణతోపా టు గద్వాల పట్టణ ఎస్‌ఐ అదు పులోకి తీసుకుని వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్‌ ల ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

విధి నిర్వహణలో ఆగిన ఉపాధ్యాయుడి ఊపిరి !

- కన్నీటిపర్యంతమైనతోటి ఉపాధ్యాయులు


రామిరెడ్డి(ఫైల్)

మానవపాడు : విధినిర్వహణలో ఓ ఉపాధ్యా యుడు మృతిచెందిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడులో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మానవపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 23మంది ఉపా ధ్యాయులున్నారు. వారిలో రామిరెడ్డి అనే ఉపాధ్యా యుడు 24జూలై 2009లో బదిలీపై మానవపా డుకు వచ్చారు. సోమవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో కాస్త అస్వస్థతగా ఉందని తోటి ఉపా ధ్యాయులతో చెప్పాడు. భోజన విరామం తర్వాత క్లాస్ లేకపోవడంతో విశ్రాంతి గదిలో కుర్చీలో సేద తీరుతూ ఒక్కసారిగా కింద పడిపోయాడు. శబ్దం రావడంతో గదిలోకి ఉపాధ్యాయులు వెళ్లి చూడగా అచేతనస్థితిలో రామిరెడ్డి ఉన్నాడు. వెంటనే అత న్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లారు. పరిస్థి తి విషమించడంతో కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్ప త్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించా రు. అప్పటివరకు అందరితో కలిసి భోజనం చేసిన రామిరెడ్డి తమతో లేదని తెలిసి తోటి ఉపాధ్యా యులు కన్నీ టిపర్యంతమ య్యారు. రామిరెడ్డి వివాదా లకు దూరంగా ఉంటూ, ఎంతో ఆప్యాయంగా పలక రించేవారని తోటిఉపాధ్యా యులు తెలిపారు. ఎనిమిదే ళ్లుగా విద్యార్థులతోనే కాకుం డా తల్లిదండ్రులతోనూ మంచి అనుబంధం ఉంద ని ఉపాధ్యాయులు మురళీధర్, రామేష్‌గుప్త, నాగేందర్‌రావు, మద్దిలేటిలు తెలిపారు. రామిరెడ్డి మృతికి డీఈఓ వేణుగోపాల్ సంతాపం తెలిపిన ట్లు చెప్పారు. రామిరెడ్డికి భార్య వేణమ్మ, ఇద్దరు కూమార్తెలున్నారు. ఈయన స్వగ్రామం అయిజ మండలం చిన్నతాండ్రపాడు. మంగళవారం స్వగ్రా మంలోనే అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతికి సంతాపంగా మంగళవారం పాఠశాలకు సెలవు ప్రకటించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

నాగర్‌కర్నూల్ క్రైం : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో యువ రైతు కుర్వ మొగులాల్(32) మృతి చెందినట్లు ఎస్సై పురుషోత్తం సోమవారం తెలిపారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామానికి చెందిన మొగులాల్ పత్తి చేనుకు క్రిమిసంహారక మందు కొట్టేందు కు అత్తగారి దగ్గర త్రైవాన్ స్ప్రే పంప్ తెచ్చేందుకు పెద్దముద్దనూరు గ్రామానికి ద్విచక్రవాహనంపై ఆదివారం సాయంత్రం వెళ్తుండగా వనపట్ల స్టేజి సమీపంలో ఇండికా కారు ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. హైదరాబాద్‌కు చెందినకొందరు ఇండికా కారులో దైవదర్శనం కోసం నాయినోనిపల్లి మైసమ్మ దగ్గ రకు వెళ్లి తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బాధిత కుటుంబానికిఅప్పజెప్పినట్లు ఎస్సై తెలిపారు.

బైక్ ప్రమాదంలో యువకుడు..

నారాయణపేటటౌన్: బైక్ ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మండలం పెద్దజట్రం వద్ద సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద్దజట్రం గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్, రాజేష్‌లు బైక్‌పై పే టకు వెళ్తుండగా చిన్నజట్రం వద్ద రోడ్డుపై ఆంజనేయులు అనేవ్యక్తి రావడంతో అతన్ని ఢీకొట్టారు. దాంతో అరుణ్‌కుమార్ తలకు తీవ్ర గాయాలుకాగా, వెనుకనున్న రాజేష్‌కు గాయాలు కాలేదు. ఆంజనే యులు కాలుకు గాయమైంది. అరుణ్‌కుమార్‌ను చికిత్స కోసం పేట ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయగా పరిస్థితి విష మించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అరుణ్‌కుమార్ చికిత్స పొందుతూ ఉదయం మృతిచెందినట్లు బసవాపురం రాజు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ యాదగిరి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మధుసూ దన్ గౌడ్ తెలిపారు.

డీసీఎం ఢీకొని ఒకరు..

కృష్ణ: డీసీఎం ఢీకొని బైక్ నడుపుతున్న వ్యక్తి మృతిచెందిన సం ఘటన మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణమండలం గుడెబల్లూర్ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రం సిరివార్ గ్రామానికి చెందిన కిరణ్ (39) తన బైక్‌పై మక్త ల్‌కు వెళ్తుండగా హైదరాబాద్ నుంచి వస్తున్న డీసీఎం బైకును ఢీకొ ట్టడంతో కిరణ్ తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ఆసుపత్రికి తరలించామన్నారు.

వివాహిత అదృశ్యం: కేసు నమోదు


విమలాబాయి

మిడ్జిల్ :మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం భైరంపల్లి గ్రామానికి చెందిన విమలాబాయి ఈ నెల 19 నుంచి కనిపిం చటంలేదని ఎస్సై ఆవు ల సైదులు సోమ వారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. భైరంపల్లికి చెందిన వీరేష భార్య విమ లాబాయి ఈ నెల 19న ఇంటినుంచి బయ టకు వె ళ్లి తిరిగిరాకపోవడంతో బంధు వులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె తమ్ముడు లక్ష్మీకాంత్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు తెలిపారు. తెలిసిన వారు మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సెల్ నెంబర్, 9440900911కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని ఎస్సై ఆవుల సైదులు కోరారు.

విద్యార్థి అదృశ్యం


నాగరాజు

ఇటిక్యాలరూరల్ : జోగుళాంబ గద్వా ల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం గ్రామానికి చెందిన నాగరా జు అనే విద్యార్థి అదృశ్యమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇటిక్యాల ఎస్‌ఐ జగదీశ్వర్ కథనం ప్రకారం హైదరా బాదు నారాయణ కాలేజ్‌లో ఇంటర్మీడియె ట్ చదువుతున్న విద్యార్థి నాగరాజు ఆదివా రం ఇంటినుంచి తల్లిదండ్రులు ఇచ్చిన సెల్ ఫోన్ తీసుకుని బయలుదేరాడు. ఆదివారం సాయంత్రం దాకా సెల్‌ఫోన్ అందుబా టులో ఉందని, అనంతరం అందుబాటు లో లేకపోవడంతో కాలేజ్‌లో ఆరా తీయగా అక్కడికి వెళ్లకపోవడంతో సోమవారం ఇటిక్యాల ఎస్‌ఐకి ఫిర్యాదు చేశారు. విద్యార్థి అదృశ్యం అనుమానాస్పదంగా ఉందని, పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

మంత్రి జూపల్లి హామీపై హర్షం

కొల్లాపూర్ రూరల్: జిల్లా కేంద్రంలో ఫొటో గ్రాఫర్స్‌కు సొంత భవనం కోసం రూ.10 లక్షలు ఇస్తున్నట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించడంపై ఆ సంఘం కొల్లాపూర్ యూనియన్ తాలుకా అధ్యక్షుడు కట్టా శ్రీనివాసులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న ఫొటో గ్రాఫర్ల సమస్యలను కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.



వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : నేనేరాజు నేనే మంత్రి

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	5000
కందులు	5050
వరి(1010రకం)	1450
మొక్కజొన్న	1410

వాల్ పోస్టర్ విడుదల



కొల్లాపూర్‌లో పోస్టర్ విడుదల చేస్తున్న ఉద్యోగులు

కొల్లాపూర్ రూరల్: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న టీఎస్‌సీపీఎస్ఈఏ తలపెట్టిన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ఉద్యోగులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం లో ఉన్న లక్షా20వేల, 571 మంది ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలు సీపీఎస్ మూలంగా రోడ్డునపడే పరిస్థితి ఉందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి 1980లో పెన్షన్ రూల్స్‌ను ప్రతి ఉద్యోగికి వర్తింపజేస్తూ భద్రత కల్పించాల ని వారు డిమాండ్ చేశారు. నాయకులు బృంగి కృష్ణప్రసాద్, డీటీ ఎక్బాల్, ఆర్ఐ రాజేశ్వరి, వీఆర్వోలు చెన్నయ్య, కురుమయ్య, శ్రీరాములు, సత్యనారాయణ, అనిత, రమణబాయి, లక్ష్మి, కాంత్ రెడ్డి, మల్లేష్, గణేష్ పాల్గొన్నారు.

ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు

కోడేరు: ప్రజావాణిలో ఎనిమిది ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ కృష్ణయ్య సోమవారం తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. కార్యక్రమానికి అధికారులు చాలావరకు గైర్హాజర్ కావడంతో ఫిర్యాదుదారులు మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఏవో శ్రీరాం, ఎంఈవో ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

స్థలాన్ని సర్వే చేయాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు

కొల్లాపూర్ రూరల్: మండల కేంద్రంలో సోమవారం ప్రజావాణిలో వాల్మీకి యువకబృందంవారు పంచాయతీకి చెందిన స్థలాన్ని సర్వే చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కొల్లాపూర్ నగరపంచాయతీ స్థలాన్ని మజీద్ కమిటీవారు ఉర్దూ పాఠశాలకొరకు కబ్జాచేసి సెప్టిక్ ట్యాంక్ నిర్మించారని, దాని మూలంగా వాసన వస్తోందని, వెంటనే ఖాళీ స్థలంపై సర్వే చేయాలని వారు కోరారు.

విశ్వ బ్రాహ్మణుల గ్రామ కమిటీ ఎన్నిక

కోడేరు: మండల పరిధిలోని నార్పాయిపల్లి గ్రామంలో విశ్వబ్రాహ్మణుల గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రమేష్, ఉపాధ్యక్షుడిగా దేవేంద్రం, కార్యదర్శి దేవయ్య, సహాయకార్యదర్శిగా విష్ణుమూర్తి, కోశాధికారి భానుమూర్తి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

ఇందిరమ్మ బిల్లుల పరిశీలన

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో సోమవారం తహసీల్దార్ వెంకటరమణ ఇందిరమ్మ బిల్లులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గతంలో కట్టిన ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసినవి, అసంపూర్తిగా వదిలివేసిన వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉశేన్, ఆర్ఐ హన్మంత్, పంచాయతీ రాజ్ ఏఈ సాయిరాం, వీఆర్వో సత్యనారాయణ, వీఆర్ఏ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల గౌడ సంఘం కమిటీ ఎన్నిక



నియామక పత్రం ఇస్తున్న నాయకులు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో తెలంగాణ గౌడ సంఘం కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. అధ్యక్షుడిగా పట్వర్ల భాస్కర్‌గౌడ్, సలహాదారులుగా వి.జనార్ధన్ గౌడ్, వం గ మేమనాథ్‌గౌడ్, విష్ణుగౌడ్, ఉపాధ్యక్షులుగా పటవర్ల రామన్ గౌడ్, సీతారామన్ గౌడ్, అధికార ప్రతినిధిగా విష్ణుగౌ డ్, ప్రధాన కార్యదర్శిగా సురేందర్‌గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శిగా బాలరాజుగౌడ్, కోశాధికారిగా మాచర్ల రవికుమార్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా మధుగౌడ్, సోమన్నగౌడ్, రాజన్నగౌడ్‌లను ఎన్నుకున్నారు.

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

పెద్దకొత్తపల్లి: ఈ నెల 25నుంచి ప్రారంభం అయ్యే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని తహసీల్దార్ అశోక్ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకుపెద్దలు, వివిధ పార్టీల నాయకులు, పోలీస్‌ల ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వినాయకుని విగ్రహాలు ప్రతిష్ఠించే వా రు అనుమతులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటరమణ, జడ్పీటీసీ సింగారం వెంకటయ్య, ఇన్ చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్, ఏఎస్ఐ ఆల్బుద్దీన్, హెడ్‌కానిస్టేబుల్ శంకరయ్య, చాంద్‌భాష, వెంకటేష్, శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఈ దారి.. బురద దారి

- రోడ్డుపైన చేరిన మురుగు నీరు
- ఇబ్బందుల్లో విద్యార్థులు, రైతులు

నా దారి.. రహదారి అని నరసింహ సినిమాలో రజనీకాంత్ డైలాగ్ చెబుతాడు.. అచ్చం అదే తరహాలో పెద్దకొత్తపల్లి ఎస్సీ వసతిగృహ విద్యార్థులు మా దారి.. బురద దారి అని చెబుతున్నారు. రజనీకాంత్ డైలాగ్‌కు సినిమా హాల్లో ఈలలు, కేకలు, చప్పట్ల మోత మోగితే.. ఈ విద్యార్థుల ఆవేదన అరణ్యరోదనే.



మురుగునీరు, బురదతో అస్తవ్యస్తంగా ఉన్న పెద్దకొత్తపల్లి ఎస్సీ హాస్టల్‌కు వెళ్లే రహదారి

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహానికి వెళ్ళే రహదారి మురుగునీరు చేరి బురద మయమైంది. దీంతో విద్యార్థులు వసతిగృహానికి చేరుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పెద్దకొత్తపల్లి బీసీ కాలనీలో ఎస్సీ బాలుర వసతి గృహం ఉంది. హాస్టల్ ముందున్న రోడ్డుపై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం విద్యార్థులు వసతి గృహం నుంచి పాఠశాలకు వెళ్లాలంటే ఈ మురుగునీటిలో అవస్థలు పడాల్సిందే. రైతులు కూడా ఇదేదారి గుండా పొలాలకు వెళ్లాల్సి ఉంది. దీంతో వారికీ ఇబ్బందులు తప్పడంలేదు. గుంతలో మొరం పోసి శుభ్రం చేయకపోవడంతో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో వసతి గృహ విద్యార్థులు దోమల బెడదకు తాళలేక పోతున్నారు. రహదారి ఇలాగే ఉంటే విద్యార్థులు వ్యాధుల బారినపడే అవకాశం ఉంది. ప్రభుత్వం స్వచ్ఛ భారత్ లో భాగంగా పరిసరాలు పరిశుభ్రపరచుకోవాలని పేర్కొంటున్నా స్థానిక యంత్రాంగానికి పట్టినట్లు లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాలుర వసతి గృహం ముందు మురుగు నీటిపై మొరం పోసి రహదారిని శుభ్రం చేయాలని విద్యార్థులతోపాటు రైతులు, గ్రామస్థులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



రోడ్డుపై నీరు చేరి బురద ఉండటంతో ప్రతిరోజు పాఠశాలకు వెళ్లడానికి, వసతి గృహానికి చేరుకోవాలంటే ఇబ్బంది పడుతున్నాం. మురుగు నీటిమయమైన రహదారికి మరమ్మతు చేయాలి.

- బాలరాజు, వసతి గృహ విద్యార్థి

మొరం పోసి శుభ్ర పరచాలి



వసతి గృహ ఆవరణలో రోడ్డుపై మురుగునీటిలో దోమలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమలవల్ల రోగాలు వస్తున్నాయి. వెంటనే మురుగునీటిని తొలగించాలి.

- ఎం.రమేష్, వసతిగృహ విద్యార్థి

వ్యక్తిపై అడవిపంది దాడి

పెంట్లవెల్లి: కొల్లాపూర్ మండలంరామాపురంలో సోమవారం ఓ వ్యక్తిపై అడవిపంది దాడిచేసింది. బాధితుల వివరాల ప్రకారం సేవ్య ఉశేన్ రోజులాగానే పొలం దగ్గరికి వెళ్లి పని చేస్తుండగా ఎదురుగా అడవి పంది వచ్చి అతడిపై దాడి చేయడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాలైన ఉశేన్ ను పక్కన ఉన్న పొలంలో పని చేస్తున్న వారు గమనించి చికిత్స నిమిత్తం కొల్లాపూర్‌లోని ఆసుపత్రికి తరలించారు.

'బస్టాండ్‌ను వినియోగంలోకి తేవాలి'

పెంట్లవెల్లి: నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను వినియోగంలోకి తెచ్చి బస్సులు ఆవరణంలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పెంట్లవెల్లి యూత్ కాంగ్రెస్ నాయకుడు రఫియొద్దీన్ సోమవారం ఆర్ఐ గోవిందరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్టాండ్ ఉపయోగంలో లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో బస్టాండ్ ఆవరణలో నిత్యం ప్రైవేట్ వాహనాలు నిలుపుతున్నారని పేర్కొన్నారు. గ్రామంలోని చెత్తనంతా బస్టాండ్ ఆవరణలో తెచ్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బస్టాండ్‌ను వినియోగంలోకి తెచ్చి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లింగం, వేటూరివెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

పెద్దకొత్తపల్లి: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ అశోక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నకారుపాముల ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో వెంకటరమణమ్మ, సర్పంచ్ ఎల్లమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆరో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె



ఉద్యోగులకు సంఘీభావం తెల్పుతున్న సర్పంచ్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోట్ల సురేందర్ వారికి సంఘీభావం తెలిపారు. ఉద్యోగులు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ రిపోర్టును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ తపాలా ఉద్యోగులను టార్గెట్ పేరుతో వేధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తపాళ ఉద్యోగులను సివిల్ సర్వెంట్స్‌గా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు డిష్ శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ హన్మంత్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు హరిప్రసాద్, తపాలా ఉద్యోగులు జాఫర్, కిషోర్, రాము తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లా వాక్సిన్ విద్యార్థులకు తప్పనిసరి

పెంట్లవెల్లి: ప్రతి విద్యార్థికి రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు టీకాలు వేయడం మూలంగా రోగనిరోధక శక్తి వస్తుందన్నారు. అలాగే తట్టు లాంటి వ్యాధులు దరిచేరవన్నారు. సర్పంచ్ ఉశేన్, ఆర్ఐ హన్మంత్, ఏఎన్ఎం మంజుల, వీఆర్వో సత్యం పాల్గొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు

సింగోటం (కొల్లాపూర్ రూరల్): సింగోటం గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు రుబెల్లా టీకాలు వైద్యాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15సంవత్సరాల విద్యార్థులకు రుబెల్లా వ్యాక్సిన్ కచ్చితంగా ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కురుమయ్య, ఉప సర్పంచ్ బాలమ్మ, ఏఎన్ఎం రమణమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి రుబెల్లా టీకాను వేయించాలి



చిన్నకారుపాములలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

పెద్దకొత్తపల్లి: రుబెల్లా టీకాలను ప్రతి చిన్నారికి తప్పనిసరిగా వేయించాలని తహసీల్దార్ బి.అశోక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నకారుపాముల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రుబెల్లా టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చదువుతున్న విద్యార్థులకు గ్రామంలో ఇంటింటికీ తిరిగి రుబెల్లా టీకాలను వేయాలన్నారు. ఈ టీకాలను వాడం మూలంగా విద్యార్థులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడీపీవో వెంకటరమణమ్మ, సర్పంచ్ ఎల్లమ్మ, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. సలీం తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు		
మటన్ కిలో	:	రూ.440
చికెన్ స్కిన్ లెస్	:	రూ.180
స్కిన్ తో	:	రూ.160
నాటుకోడి కిలో	:	రూ.350

చేపల ధరలు	
దూబొచ్చ కిలో	రూ.130
పొందుగ	రూ.350
బొచ్చ	రూ.300
కొర్రమట్టలు	రూ.400

సినిమా గైడ్



నవరంగ్	:	లై
శ్రీనివాస	:	జయ జానకి నాయక
వెంకటేశ్వర	:	నేనే రాజు నేనే మంత్రి

కూరగాయల ధరలు



టమాట	-50	క్యారెట్	-40
వంకాయ	-30	క్యాప్సికం	-30
చిక్కుడు	-40	దొండకాయ	-40
పచ్చిమిర్చి	-60	దోసకాయ	-30
బెండ	-40	బెనిస్	-50
బీరకాయ	-30	బీట్‌రూట్	-40
కాకర	-30	ఆలుగడ్డ	-30
చోళకాయ	-25	కీరదోస	-30
క్యాబేజీ	-30	ఉల్లి	-30

ఆటలకు ఆటంకం..!

- తేరు మైదానంలో అన్నీ సమస్యలే
- క్రీడాకారులకు అవస్థలు


క్రీడా స్థలంలో సంత కొనసాగుతున్న దృశ్యం

గద్వాలటౌన్: పట్టణంలోని ఏర్పాటు చేసిన తేరుమైదానంలో క్రీడాకారులకు నిత్యం అవస్థలు ఎదురవుతున్నాయి. సంస్థానాధీశులకు పుట్‌బాల్ పట్ల ఉన్న మక్కువతో ఆ స్థలాన్ని క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు కేటాయించారు. ఒక్క బ్రహ్మోత్సవం సందర్భంగా 15 రోజులు మినహాయిస్తే మిగతా రోజులలో ఇక్కడే క్రీడాకారులు ఆడుకోవడం జరుగుతుంది. ఇక్కడ శిక్షణ పొందిన అనేక మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించారని పలువురి అభిప్రాయం.

సంత ఏర్పాటుతో అవస్థలు

పట్టణంలో ప్రతి సోమవారం వారాంతపు సంత నిర్వాహణకు నిర్ణయించిన అప్పటి అధికారులు, ప్రజాప్రతినిధులు అందుకు అనువైన స్థలంగా తేరుమైదానాన్ని ఎంచుకున్నారు. దీంతో క్రీడాకారులకు అసౌకర్యం కలుగుతోంది. విశాలమైన ఖాళీ స్థలం పట్టణం నడి బొడ్డున ఉండటం వల్ల సభలు, సమావేశాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకు తేరుమైదానమే వేదికగా మారింది. దీంతో ఆటలకు సెలవు చెప్పాల్సి వస్తోందని క్రీడాకారులు వాపోతున్నారు.

ఆక్రమాలు కట్టడాలు

తేరుమైదానం చుట్టుముట్టు సంస్థానాధీశులు 1984లో ఐడిఎస్ఎంటి దుకాణాలు నిర్మించగా విశాలమైన స్థలంలో కొంత భాగం వాణిజ్య సముదాయంగా మారింది. ప్రభుత్వం తేరు మైదానాన్ని మినిస్టేడియంగా మార్చాలన్న ఉద్దేశంతో ఒక వైపు నిర్మించిన కట్టడం అర్ధాంతరంగా నిలిచిపోగా అక్కడ కొంత స్థలం నిర్మాణానికి సరిపోయింది. మిగతా స్థలాన్నైనా పూర్తిగా వాడుకుందామనుకున్న క్రీడాకారులకు కబ్జాల తలనొప్పి తప్పటం లేదు. క్రీడల కోసం ఉద్దేశించిన స్థలంలో ఇతరుల తమ కార్యక్రమాలు నిర్వహించుకుంటుండగా తామే పరాయి వారిగా మారామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూల్‌గేమ్స్ సెలక్షన్స్‌లో భాగంగా సోమవారం హాకీ సెలక్షన్స్ కోసం క్రీడాకారులు పీఈటీలు వెళ్లగా సంత కోసం వచ్చిన వ్యాపారులు అడ్డుతగలడం వివాదాస్పదమైంది. పోలీసులు జోక్యం చేసుకొని ఒక వైపు సంత కొనసాగేలా, మరోవైపు హాకీ సెలక్షన్స్ జరిగేలా ఇరువురికి నచ్చజెప్పడంతో వివాదం సద్దుమనిగింది. ఇప్పటికైనా పాలకులు మేల్కొని క్రీడాకారులకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగించాలని వారు కోరుతున్నారు. ఈ విషయంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు కోరుతున్నారు.

క్రీడల్లో నైపుణ్యం కోసం కృషి చేయాలి

ఎంఈవో ప్రతాప్‌రెడ్డి


పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

గద్వాల అర్బన్: జాతీయ క్రీడగా ఉన్న హాకీలో నైపుణ్యాన్ని పెంచుకుని రాణించేందుకు కృషి చేయాలని గద్వాల ఎంఈవో ప్రతాప్‌రెడ్డి క్రీడాకారులకు సూచించారు. 63వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఎంపికల్లో భాగంగా సోమవారం స్థానిక తేరుమైదానంలో జిల్లా స్థాయి హాకీ పోటీల సెలక్షన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతో పాటు విద్యార్థులకు క్రీడలు కూడా చాలా ముఖ్యమన్నారు. క్రీడలు శారీరక ధృఢత్వంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడుతాయన్నారు. అండర్-14, అండర్-17 జిల్లా స్థాయి హాకీ ఎంపికలు నిర్వహిస్తున్న ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఈ సెలక్షన్స్‌కు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు దాదాపు వంద మంది హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు ఆనంద్‌కుమార్, కృష్ణ, వెంకటయ్య, ట్రాఫిక్ ఎస్సై వెంకటేష్, విజయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

సమయానుకూలంగా బస్సులు నడపాలి


డీఎంకు వినతిపత్రం ఇస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

గద్వాల అర్బన్: పట్టణాలకు చదువుకోవడానికి గ్రామీణ ప్రాంతాల నుంచి వెళ్లే విద్యార్థుల కోసం సమయానుకూలంగా బస్సులు నడపాలని పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. డిపో గేటు ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సంఘాల ప్రతినిధులు సోమవారం డీఎం మురళీధర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాలు సమర్పించారు. డిపో పరిధిలోని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు గంజిపేటరాజు, హలీం, శంకర్, శివ, మురళీ, ఎస్ఎఫ్ఐ నాయకులు రంగస్వామి, ముని, హరి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా బిల్లు కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

డీసీసీ మహిళా అధ్యక్షురాలు బండల పద్మావతి

గద్వాలటౌన్: మహిళా బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బండల పద్మావతి అన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా రెండో రోజు అయిన సోమవారం పట్టణంలోని 16వ వార్డులో ఆమె సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడంపై అన్ని పార్టీలు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని ఎంఎఎల్‌డి ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల, నవోదయ మహిళ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులతో సంతకాలు చేయించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జయలక్ష్మి, మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


సంతకాలను సేకరిస్తున్న డీసీసీ మహిళా అధ్యక్షురాలు

ఆలస్యంగా నడిచిన రైళ్లు

గద్వాలఅర్బన్: జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ లో సోమవారం పలు రైళ్లు ఆలస్యంగా స్టేషన్ కు చేరుకున్నాయి. దీంతో ప్రయాణీ కులకు తీవ్ర ఆటంకం ఎదురైంది. తుంగభద్ర 11.20 గంటలకు గద్వాల స్టేషన్ కి రావాల్సిన రైలు మ ధ్యాహ్నం 12.50గంటలకు వచ్చింది. అదేవిధంగా తిరుపతికి వెళ్లాల్సిన హజరత్ నిజాముద్దీన్ గంట న్నర ఆలస్యంగా వెళ్లింది. ఇలా రైళ్లు ఆలస్యంతో చాలా మంది ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు. ఉద్యోగ స్థులు తమ కార్యాలయా లకు వెళ్లడానికి ఆల స్యం అవుతుందని వాపోయారు. ప్రతి సోమవారం రైళ్ల సమయపాలన ఇలానే జరు గుతుందని ప్రయాణికులు, ఉద్యోగులు వాపో యారు. ఇకముందు ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరారు.

పీవీఆర్‌కే ప్రసాద్ మృతి పట్ల భీంసేన్ రావు సంతాపం

గద్వాలటౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి టీటీడీ ధార్మిక మండలి చైర్మన్ పీవీఆర్‌కే ప్రసాద్ మృతి పట్ల స్వతంత్ర కౌన్సిలర్ పి.భీంసేన్ రావు సోమవారం ఒక ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. టీటీడీ ఈఓగా అక్కడి సంస్కరణలకు శ్రీకారం చుట్టిన పీవీఆర్‌కే ప్రసాద్‌కు గద్వాలతో ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. 1970లో అప్పటి గద్వాల ఎమ్మెల్యే పాగపుల్లారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తేరుమైదానంలో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలు విజయవంతం చేయడంలో సమాచార శాఖ కమిషనర్‌గా ఆయన సేవలు విశిష్టమైనవన్నారు. పివి నర్సింహారావు ప్రధానిగా ఉన్న సమయంలో పీఎంఓలో ప్రధాన ఓఎస్‌డిగా పీవీఆర్‌కే ప్రసాద్ చేసిన సేవలు దేశ ప్రజలు మర్చిపోలేనివని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు.

విద్యార్థులను బడిలో చేర్పించాలి

గట్టు: తల్లిదండ్రులు తమ పిల్లలను బడిలో చేర్పించాలని జడ్పీటీసీ బాసుశ్యామల పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బల్గెర గ్రామంలో ఎంవిఎఫ్ క్లస్టర్ లెవల్ సమావేశం నిర్వహించారు. ఈ స మావేశానికి వివిధ గ్రామాల సర్పంచులతో పాటు ఆమె ముఖ్య అ తిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాలలో తల్లిదండ్రులను తమ పిల్లలను బడులకు పంపకుండా పనులకు పంపుతున్నారని తల్లిదండ్రులు తమ వైఖరిని మార్చుకోవాలని కోరారు. పిల్లలకు చదువు నేర్పాలన్నారు. చదువుకుంటేనే వారి జీవితాలు బాగుపడుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మావతి, శంకరన్న, శ్రావణి, పుష్ప, హనుమంతు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సెలవుకు తపస్ సంపూర్ణ మద్దతు

జిల్లా తపస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి


మాట్లాడుతున్న తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు

మల్దకల్: పాత పెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 నుంచి ఉద్యోగులు చేయబోతున్న సామూహిక సెలవు కార్యక్రమానికి తపస్ ఉపాధ్యాయ సంఘం తన పూర్తి మద్దతును ప్రకటిస్తుందని జిల్లా అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామేశ్వరరావు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల జీవితానికి భరోసా కల్పించలేని సీపీఎస్ విధానాన్ని తమ సంఘం మొదటి నుండి వ్యతిరేకిస్తోందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో అధ్యక్ష కార్యదర్శులు సామూహిక సెలవుకు పూర్తి మద్దతు తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల నాయకులు భాస్కర్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

తాగు నీటి సమస్యను తీరుస్తున్నాం

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పరమేష్



ధరూర్: గ్రామాల్లో తాగునీటి సమస్యలను గుర్తించి గ్రామాల వారిగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పరమేష్ అన్నారు. ఇది వరకు ఉమ్మడి మండలాల్లో గ్రామాల వారీగా సర్వేలు నిర్వహించామని సమస్య తీవ్రంగా ఉంటే బోర్లను లీజులకు తీసుకుని తాగునీటి సరఫరా కొనసాగిస్తున్నామని మని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పరమేష్ అన్నారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలు వెల్లడించారు.

మిషన్ భగీరథ పనులు ఎంత వరకు వచ్చాయి?

దాదాపు జూరాల ప్రాజెక్టు నుంచి పైప్‌లైన్ పనులు పూర్తి కావస్తున్నాయి. మొదటగా మెయిన్ లైన్ పనులు పూర్తి కానున్నాయి. మొదటగా ఇంటెక్‌వెల్ పనులు కూడా చివరి దశలో ఉన్నాయి.

ట్యాంకుల నిర్మాణాలు పూర్తయ్యాయా?

ధరూర్ మండలంలో మొత్తం 50 ట్యాంకులకు గాను 40 ట్యాంకులు పూర్తి అయ్యాయి. మిగతా 10 ట్యాంకులకు స్థల సమస్య కారణంగా పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కూడా త్వరలో స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడి పూర్తి చేస్తాం.

ట్యాంకుల పరిశుభ్రతపై పర్యవేక్షిస్తున్నారా?

గ్రామాల్లో ఉన్న ట్యాంకుల పరిశుభ్రతపై స్థానిక సిబ్బంది ద్వారా ఎప్పటికప్పుడు వివరాలు సేకరిస్తున్నాం. ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రపరిచి వాటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తున్నాం. ప్రజలకు ఎటువంటి రోగాలు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం.



చెంచులక్ష్మికి దిక్కెవరు ?

● శిథిలమవుతున్న మ్యూజియం ● రూ. 30లక్షలతో పునరుద్ధరణ
● రాష్ట్రంలో నాలుగు చోట్ల గిరిజన మ్యూజియాల ఏర్పాటు

అచ్చంపేట: నల్లమల అభయారణ్యంలో ఏర్పాటు చేసిన చెంచులక్ష్మి మ్యూజియం పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అటవీ అందాలు, ప్రకృతి సోయగాలు, వన్య ప్రాణుల సం చారం, పక్షుల కిలకిలరావాలకు తోడు కృష్ణమ్మ గల గలలతో అనునిత్యం సవ్వడి చేస్తూ నల్లమల అభయారణ్యంలో మమేకమై ఎంతో మంది చెంచులు జీవనం కొనసాగిస్తు న్నారు. వారి జీవన శైలి, వారి వృత్తాంతం, వారి కళలు, సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్‌లో అటవీ ప్రాంతంలో చెంచులక్ష్మీ మ్యూజియాన్ని 2008లో రూ. 20లక్షలతో ఏర్పాటు చేశారు. ఈమ్యూజియంలో కొండ చరియలు, చెంచుల జీవన శైలికి అద్దం పట్టే విధంగా తేనె సేకరణ పద్ధతులు, చెంచుల సహజ కృత్యాలు, మారణాయుధాలు, వైద్యం కోసం ఎలా తరలించే విధానం తదితర అంశాలు కళ్ళకు అద్దం పట్టే విధంగా తయారుచేసి ఇక్కడ ఉంచారు. అనునిత్యం హైదరాబాద్-శ్రీశైలం వెళ్లే యాత్రికులు, పర్యాటకులు ఈ మ్యూజియంను సందర్శించి వారి జీవనశైలిని అర్థం చేసుకునే వారు.

శిథిలావస్థకు చేరిన మ్యూజియం

రూ.20లక్షలతో నిర్మించిన చెంచు మ్యూజియం ఆలనా పాలన లేకా శిథిలమైపోతుంది. ఒకప్పుడుపర్యాటకులతో కళకళలాడిన ఈమ్యూజియం నేడు అంధకారంలోకి నెట్టబడింది. చెంచుల జీవన విధానాన్ని అద్దంపట్టే విధంగా బొమ్మలు ఈమ్యూజియంలో ఏర్పాటు చేస్తే అవి ధ్వంసమయ్యాయి.

2008లో ఏర్పాటు అయిన మ్యూజియం

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన మ్యూజియం 2008లోనే రూ. 20 లక్షల వ్యయాంతో ఏర్పాటు చేశారు. ఈ మ్యూజియంలో నల్లమలలో జీవిస్తున్న చెంచుల జీవనవిధానానికి అద్దంపట్టే విధంగా ఆయా ఆకృతులలో బొమ్మలను తయారు చేయించి ఉంచారు. ఈ మ్యూజియంను సందర్శించాలంటే ఒక సందర్శకుని నుంచి రూ. 5 రుసుము తీసుకొని అనుమతించే వారు. కాలక్రమేనా ఈ మ్యూజియంలో బొమ్మలు ఒక్కొక్కటిగా ధ్వంసమై పోయాయి.

నాలుగు చోట్ల గిరిజన మ్యూజియాలు

రాష్ట్రంలో నాలుగుచోట్ల గిరిజన మ్యూజియాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్‌లో ఉన్న మ్యూజియం పునరుద్దరణతో పాటు మేడారం, రంజీగోండ్, నిర్మల్ మ్యూజియాలున్నాయి.



కళ తప్పిన మ్యూజియం

ప్రతి పాదనలు పంపాం

మన్ననూర్‌లో ఏర్పాటుచేసిన చెంచు లక్ష్మీ మ్యూజియం పునరుద్దరణ కోసం రూ. 30 లక్షలు అవసరం ఉంటుందని ప్రభుత్వానికి నివేదికలు అందించాం. ఏడాదిలోపు ఈనిధులు మంజూరౌతాయని ఆశిస్తున్నాం.

● సత్యనారాయణ, క్యూరేటర్, గిరిజన సంక్షేమ శాఖ





ధ్వంసమైన ఆకృతులు

నిధులు మంజూరు కాగానే పునరుద్ధరిస్తాం

2008లో నిర్మించిన చెంచు మ్యూజియం శిథిలావస్థకు చేరుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని మన్ననూర్ చెంచు లక్ష్మీ మ్యూజియంతో పాటు మరో మూడు ప్రాంతాలలో ఈ మ్యూజియాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్దం చేశాం. మన్ననూర్‌లో ఉన్న చెంచు మ్యూజియం నిర్వహణ కోసం ఎలాంటి నిధులు లేకపోవడంతో నిర్వహణ ఇబ్బందిగా మారింది. పర్యాటకుల నుంచి సేకరించిన టికెట్ రుసుము దాదాపు రూ. 70 వేలకు పైగా ఉన్నాయి. మ్యూజియం పునరుద్దరణ కోసం ఆనిధులను వెచ్చించాలని ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్ళాం.

● సత్యానంద్, డీఈ



మట్టి గణపయ్యా నీ వెంటే మేమయ్యా

● మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
● పూజలకు మట్టి గణనాథులే మంచిది
● మట్టి లంబోదరులను తయారు చేయడంలో మేము సైతం

తండ్రి బాటలో తనయుడు

స్థానిక కుమ్మరి వాడకు చెందిన తండ్రి శాంతప్పను స్పూర్తిగా తీసుకొని తనయుడైన శివ, చందులు గత పక్షం రోజులుగా శ్రమించి 12 ఫీట్ల ఎత్తుతో భారీ మట్టి వినాయకుడిని సర్వ సుందరంగా తయారు చేశారు. శివ ప్రస్తుతం మహబూబ్ నగర్ భవిత కళాశాలలో బైపీసీ ద్వితీయ సంత్సరం చదువుతు ండగా సమయం దొరికినప్పుడుల్లా మట్టి పాత్రలను తయారు చేస్తూ వినాయక విగ్రహాలను తయారు చేస్తాడు. త న సోదరుడు చందు సహాయంతో భారీ వినాయక విగ్రహాన్ని తయారు చేశారు.

● శివ ,కుమ్మరివాడ, నారాయణపేట





నారాయణపేట: ఓ బొజ్జ గణపయ్య నీవెంట మేమయ్యా .. జై బోలో మట్టి విఘ్నేశ్వ ర మహారాజ్ కిజై .. మట్టి గణపయ్యలను ప్రతిష్ఠిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అంటూ పలువురు ముందుకు వస్తున్నారు. పూజలకు మట్టి వినాయకులే శ్రేష్ఠమని చెబుతూ మట్టి విఘ్నాధిపతులను తయారు చేయడంలో మేము సైతమంటూ కుమ్మర్లు విభిన్న ఆకృతులతో మట్టి గణాధిపతులను సర్వ సుందరంగా తీర్చిదిద్ది సిద్ధం చేశారు. రసాయన రంగులతో తయారు చేసే ప్లాస్టరాఫ్ పారిస్ సిమెంట్ విగ్రహాలకు బదులు మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని పలు సామాజిక మాధ్యమాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేస్తుండడంతో పాటు పర్యావరణ నిపుణులు సూచిస్తుండడంతో కొందరు మట్టి వినాయకులను ప్రతిష్ఠించేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే గణేష్ సంబరాల్లో ప్రత్యేకత చోటును సంపాదించు కున్న నారాయణపేటలో కొన్ని ఏళ్లుగా ఆర్యవైశ్య యువజన సంఘం, కుమ్మరివాడ, న్యూ జెండా కట్ట తదితర గణేష్ నిర్వహాకులు వస్తు స్పూర్తిగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపయ్యలను ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజించాలని ప్రతి ఒక్కరు సూచిస్తున్నారు.

మట్టి గణపయ్యల తయారీలో దిట్ట



నారాయణపేట కుమ్మరి వాడలో విభిన్న ఆకృతు లలో తయారు చేయడంలో దిట్టగా తిరుపతి పేరును తెచ్చుకున్నాడు. చిన్న వినాయకుల నుంచి ఆరు ఫీట్ల ఎత్తుగల మట్టి వినాయకులను విభిన్న ఆకృతులలో చేస్తున్నాడు. ఐదు రోజులకు ఒక మట్టి భారీ వినాయకుడు సిద్ధం అవుతుంది. అందరితో భళా అనిపించుకుంటున్నాడు.

మూడేళ్లుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాం

మూడేళ్లుగా వివిధ రకాలలో విభిన్న ఆకృతుల మట్టి వినాయకులను సిద్ధంచేసి విక్రయించాం. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల విగ్రహాలకు ఏటేటా డిమాండ్ పెరుగుతూనే ఉంది.

● కృష్ణ, కుమ్మరివాడ, నారాయణపేట



గడువు 31

● ఆలోగా విద్యార్థుల ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి ● తద్వారా నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట
● జిల్లాలో 1,850 పాఠశాలల్లో.. 2,25,942 మంది విద్యార్థులు ● ఇప్పటి వరకు 85.97 శాతం పూర్తి

మహబూబ్‌నగర విద్యావిభాగం: జిల్లాలోని 26 మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, కేజీబీవీ, గురుకుల, ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 1,850 ఉన్నాయి. వీటన్నింటిలో 2,55,942 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. చైల్డ్‌ఇన్ఫోకు వీరందరి ఆధార్ నంబరును అనుసంధానం చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. ఇప్పటి వరకు 2,26,066 మంది విద్యార్థుల ఆధార్‌ను అనుసంధానం చేశారు. అంటే 86.28 శాతం మాత్రమే పూర్తిచేశారు. అత్యధికంగా 95శాతం హన్వాడ, సీసీ కుంట, రాజాపూర్, నవాబ్‌పేట మండలాల్లో, మరో 11 మండలాల్లో 90శాతానికిపైగా పూర్తి చేశారు. ఏడు మండలాల్లో 80 నుంచి 90 శాతం అనుసంధానం చేశారు. మిగతా నాలుగు మండలాలు మహబూబ్‌నగర్ రూరల్, మహబూబ్‌నగర్‌అర్బన్ , మద్దూర్, క్రిష్ణ మండలాల్లో ఆధార్ నమోదు అనుకున్న స్థాయి లేదు. ఈ నెల 31 చివరి గడువు కాగా, ఆ లోపు ఈ మండల్లో పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ప్రధానంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దీనిపై దృష్టి పెట్టడం లేదు. ప్రభుత్వ కేజీబీవీ గురుకుల పాఠశాలల్లో కూడా ప్రధానోపాధ్యాయులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ఆధార్ కార్డు లేదన్న సాకుతో కొందరు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా తప్పుడు లెక్కలు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రక్రియ పూర్తయితే వీటన్నింటికీ అడ్డుకట్ట పడనుంది.



అలసత్వం వహిస్తే చర్యలు

విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోంది. కొందరు హెచ్ఎంలు విద్యార్థుల సంఖ్యను హెచ్చు తగ్గులు చూపిస్తు ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపుతున్నారు. ఆధార్ అను సంధానం పూర్తయితే నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది. ఈనెల 31 లోపుఅనుసంధానం పూర్తిచేయాలని ఎంఈవోలు, హెచ్ఎంలు, ప్రైవేట్‌స్కూళ్ల యాజమాన్యలతో కలెక్టర్, డీఈఓ ఇటీవల నిర్వహించిన సమావేశంలో సూచించారు.

గడువులోపు పూర్తి చేయాలి

చైల్డ్ ఇన్ఫోకు విద్యార్థుల ఆధార్ అనుసంధానం ఈ నెల 31లోపు పూర్తి చేయాలని ఆదేశించాం. ఇటీవల సమావేశాన్ని నిర్వహించి, ప్రైవేట్ పాఠశాలల యాజమానాలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశాం. గడువులోపు పూర్తి చేయకుంటే సంబంధిత ఎంఈఓలు, హెచ్ఎంలపై చర్యలు ఉంటాయి. ప్రతి మండలంలో వంద శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి.

● సోమిరెడ్డి, డీఈవో, మహబూబ్‌నగర్



జూరాల.. పూడిలా

గద్వాల : జూరాల పూడిక రోజురోజుకు పెరిగిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యాధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగానే ప్రాజెక్టులు సాగునీటి కాలువలను పునరుజ్జీవనం గావించేందుకు గాను ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఆధునీకీకరణ పనులు చేపడుతోంది. ఆయా ప్రాజెక్టులు, కాలువల ద్వారా నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీటిని అందించే లక్ష్యంగా నిధులు వెచ్చిస్తోంది. ఇప్పటికే పలు ప్రాజెక్టులు, పంట కాలువలు పునరుజ్జీవనానికి నోచుకున్నాయి. ఆ కోవలోకి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును చేర్చుతే బాగుండును అన్న ఆశ రైతాంగంలో వ్యక్తం అవుతోంది. జూరాల ప్రాజెక్టును గత కొన్నేళ్ళుగా సిల్ట్ సమస్య వేదిస్తోంది. దీని వల్ల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 11.85 టీఎంసీ నుంచి 9.6 టీఎంసీలకు పడిపోయింది. మరి కొంత కాలం ఇ లాగే సిల్ట్ సమస్యను వదిలివేస్తే అది అంతిమంగా ప్రాజెక్టు మనుగడనే ప్రశ్నార్థకం చేసే అవకాశాలు ఉంటాయని రైతాంగం అందోళన వ్యక్తం చేస్తోంది.

సమస్యల సుడిలో జూరాల

జూరాల ప్రాజెక్టు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు వరప్రదాయినీ... సాగు, తాగునీటిని అందించే ఏకైక ప్రాజెక్టు... ఇదీ ఇప్పుడు సమస్యల సుడిగుండంలో మునిగితేలుతోంది. ప్రాజెక్టులో వేలాది క్యూబిక్ మీటర్ల పూడిక పేరుకుపోయింది. దీని ప్రభావం కారణంగా ఏటా ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యంపై పెద్ద ప్రబావమే చూపుతోంది. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించే దశలో భారీ వరదలు వచ్చినప్పుడు ప్రాజెక్టుల్లో సిల్ట్ పేరుకుపోకుండా ఉండేందుకు గాను స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటు చేస్తారు. జూరాల ప్రాజెక్టులో కూడా ఐదు స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటు చేశారు. అయితే రెగ్యులేటర్లు ఏర్పాటు చేయడం మర్చిపోయారు. వాస్తవంగా ఏ సాగునీటి ప్రాజెక్టులో నైనా స్కవర్ స్లూయిస్ రంధ్రాలకు ఏర్పాటు చేసే సమయంలో రెగ్యులేటర్లు కూడా ఏర్పాటు చేస్తారు. వరదల సమయంలో అవి పనిచేసే విధంగా చూస్తారు. జూరాల ప్రాజెకు నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటయితే చేశారు కానీ వాటికి రెగ్యులేటర్లు ఏర్పాటు చేయడాన్ని విస్మరించారు. ఆ తరువాత కాలంలో చాలా సమస్యలు వచ్చి చేరాయి. నదికి వరదలు వచ్చిన సమయంలో రెగ్యులేటర్లును తెరిచి ఉంచాలి. వరదలు తగ్గుముఖం పట్టినప్పుడు తిరిగి వాటిని మూసివేయాలి. ఇలా చేయడంతో ప్రాజెక్టు వచ్చే వరద జలాల ద్వారా వచ్చి చేరే సిల్ట్ ప్రాజెక్టులో పేరుకుపోకుండా స్కవర్ స్లూయిస్ రంధ్రాల ద్వారా దిగవకు వెళ్తుంది. జూరాల ప్రాజెక్టులో సిల్ట్ పేరుకుపోకుండా ఐదు స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటుచేశారు. ప్రాజెక్టు జాతికి అంకితం అయ్యాక కొన్నేళ్ల వరకు అవి పనిచేశాయి వాటికి రెగ్యులేటర్లు ఏర్పాటు చేయకపోవడంతో సమస్య ఎ దురైంది. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వలు ఈ స్కవర్ స్లూయిస్ ద్వారా దిగువకు వెలుతున్నాయని, దీంతో ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గుతు వస్తోందని, ప్రాజెక్టు పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు వీటిని మూసి వేయాలని డిమాండ్ చేయడంతో స్పందించిన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ స్కవర్ స్లూయిస్ రంధ్రాలను మూసివేయించింది. అప్పటి నుంచి భారీ వరదల సమయంలో ప్రాజెక్టులో ఏటా వందలాది క్యూబిక్ మీటర్ల సిల్ట్ పేరుకు పోతూ వస్తోంది. 2009లో వచ్చిన భారీ వరద వల్ల ప్రాజెక్టులో వేలాది క్యూబిక్ మీటర్ల సిల్ట్ పేరుకుపోయిందని ప్రాజెక్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం తగ్గుతూ వస్తోందని అభిప్రాయపడుతున్నారు. ప్రాజెక్టుకు ఉన్న స్కవర్ స్లూయిస్ మూసివేయడంతో ఏటా సిల్ట్ పేరుకుపోతుంది తప్పితే అది బయటకు వెళ్లే దారి కనిపించడం లేదు.

ఆయకట్టుపై ప్రభావం.. ?

జూరాల ప్రాజెక్టులో సిల్ట్ పేరుకుపోవడంతో భవిష్యత్ లో స్థిరీకరించిన ఆయకట్టుకు సాగునీరుఅందే అవకాశాలు ఉండవనే అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి. జూరాల ప్రాజెక్టుకు బచావత్ ట్రిబ్యునల్ 17టీఎంసీలు కేటాయించింది. ప్రాజెక్టును 11.85టీఎంసీలకు డిజైన్‌చేశారు. ప్రస్తుతం 9.6టీఎంసీలు మాత్రమే నిల్వ చేస్తున్నారు. సుమారు 2.25టీఎంసీలు తక్కువగా నిల్వ చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు కింద ఆరుతడి పంటలు వేసుకోవాలని మొదటి నుంచి రైతులకు చెబుతూ వస్తున్నారు. రైతులు మాత్రం మెట్ట పంటలు సాగుచేస్తున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల కింద లక్షా 2వేల ఎకరాలకు సాగునీరందిస్తామని ఐఏబీ సమావేశంలో తీర్మానించారు. 2010లో జరిగిన ఐఏబీ సమావేశంలో లక్షా 7వేల 142 ఎకరాలు ప్రాజెక్టు కింద స్థిరీకరించడం జరిగిందని అధికారులు సమావేశం ముందు ఉంచారు. ఈ ఏడేళ్లలో 5,142ఎకరాలకు సాగునీరు అందలేదని తెలుస్తోంది. దీనికి కారణం సిల్ట్ ప్రభావమేనని రైతాంగం అంటోంది. ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు పునరుజ్జీవం పేరుతో ఆధునీకీరించి నట్లే వచ్చే వేసవిలోనైనా జూరాల ప్రాజెక్టును పునరుజ్జీవంలో భాగంగా సిల్ట్ తొలగించే పనులు చేపట్టాని కోరుతున్నారు.

ప్రభుత్వం వదులుకుంది..



ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను తొలగించడానికి రెండేళ్ల క్రితం వచ్చిన అవకాశాన్ని ప్రభుత్వం వదులుకుంది. సిల్ట్ తొలగించే పనిని ఈ ప్రభుత్వం చేస్తుందన్న నమ్మకం కూడా లేదు. వేసవిలో నైనా వాటిని తొలగించే ప్రతిపాదనలు తయారు చేస్తారో లేదో వేచి చూడాలి. ఉత్తర తెలంగాణలో పలు ప్రాజెక్టులకు పునరుజ్జీవం పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు కాలువల ఎత్తు పెంపుకోసం తయారు చేసిన ప్రతిపాదనలను ఆజాబితాలో చేర్చాలి.

● డీకే అరుణ, ఎమ్మెల్యే గద్వాల

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్ ' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్ లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్ లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టోపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రుగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▸ ....
2. డిరాబ ▸ ....
3. వియంష ▸ ....
4. క్కుఎవ ▸ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▸ ....
2. MBOB ▸ ....
3. WODO ▸ ....
4. DETI ▸ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

వరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

India's largest trade partner?

FOR ALL COMPETITIVE EXAMS

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
